
# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు



16లో.. జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 10, అక్టోబర్ 2024 | 16 పేజీలు


# రక్తమోడుతున్న రహదారులు







ఓవర్ లోడింగ్‌తో దెబ్బతింటున్న రోడ్లు..

పట్టించుకోని అధికారులు...?

రహదారుల నిర్మాణంలో నాణ్యత పాటించని కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతున్న అధికారులు...?

ఓవర్ లోడ్ తో వెళ్తున్న ఇసుక లారీలకు అభయహస్తం ఇస్తున్నది ఎవరు...?

ప్రజా ప్రయోజనం కన్నా కాంట్రాక్టర్లు విసు-రుతున్న కరెన్సీ కాగితాలకే అధికారులు కట్టుబడుతున్నారా...?

సామర్థ్యానికి మించి ఓవర్ లోడ్ తో వస్తున్న వాహనాలు జిల్లా అధికారులకు కనబడడం లేదా...?

ఈ రహదారులు బాగుపడేటప్పుడు అంటున్న ప్రజల ప్రశ్నకు సమాధానం ఏది...?

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** ములుగు జిల్లాలో రహదారుల భద్రత, రహదారుల సామర్థ్యానికి ఓవర్ లోడింగ్ ప్రధాన సమస్యగా మారింది. అధిక లోడుతో వెళ్తున్న ఇసుక వాహనాల ఓవర్ లోడింగ్ వల్ల జిల్లా రహదారులు చిద్రమవుతున్నాయి. అసలే అంతంత మాత్రంగా ఉన్న జిల్లా రహదారులు భారీ వాహనాలల్లో సామర్థ్యానికి మించి ఇసుక రవాణా చేస్తుండటంతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంలా మారింది. జిల్లా వ్యాప్తంగా నిత్యం వందలాది వాహనాల్లో ఇసుక,ఇతర భారీ సామాగ్రిని తరలిస్తున్నారు.

2 లో..

# ప్రభుత్వ భూములపై పట్టింపేది



- ఆక్రమణలకు గురవుతున్నా పట్టించుకోరా?
- విలువైన భూములు ఆక్రమణలోనే
- చెరువులు, కుంటలు, ఫారెస్ట్ ఏదీ వదలరు

**మంగపేట అక్టోబర్09, ప్రభాతవార్త** చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు, అటవీశాఖ భూములు ఏదీ వదలడం లేదు అన్నీ మాకు సమానమే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు అక్రమార్కులు. విలువైన భూములను ఇప్పటికే ఆక్రమించుకుని కొంత సాగు చేసుకుంటుండగా మిగతా భూముల్లో గుడిసెలు వేసుకుని నివాసాలు ఉంటున్నారు. కొందరు తాత్కాలికంగా నిర్మించు కుంటుంటే మరి కొందరు దర్జాగా శాస్వత నిర్మాణాలు చేపట్టారు. విలువైన భూములు ఆక్రమణకు గురవుతున్నా సంబందిత అధికారులు తమకు సంబంధం లేదన్నట్లుగా నిద్రావస్థలో ఉన్నారు. ఇంత జరుగుతున్నా అక్రమార్కులపై చర్యలు శూన్యం.



2 లో..

# ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీకి భవనం పరిశీలన



16లో..

పోచమ్మమైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త : హన్మకొండలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) సమీపంలో నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనానికి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ కోసం కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

# ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి



జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

16లో..

**మహబూబాబాద్,ప్రభాతవార్త:** విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ కార్యక్రమంపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరుచాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశించారు. బుధవారం పట్టణంలోని జువైనల్ హోమ్, ఇందిరానగర్, హెల్త్ సబ్‌సెంటర్, అంగన్వాడి సెంటర్, ఎబిసి సెంటర్‌లను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జువైనల్ హోమ్‌లో ఉన్న అనాథ పిల్లలు, ఇంటి నుండి పారిపోయిన వారు, మాధక ద్రవ్యాలకు బానిసైన పిల్లలు, చిన్నచిన్న కేసుల్లో ఉన్న బాలనేరస్థులు 11మంది పిల్లల...




# రహదారులు దారుణం...



మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా ఇసుక లారీలు, భారీ ట్రైలర్‌లు, కంటైనర్లలో సామర్థ్యానికి మించి సరుకును రవాణా చేస్తున్న పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వాహనాల్లో భారీగా ఓవర్ లోడ్‌తో ప్రయాణం సాగిస్తున్నా అధికార యంత్రాంగం చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండటంతో రహదారి భద్రతతో పాటు రహదారుల పరిస్థితి రోజురోజుకీ జిల్లాలో అధ్వానంగా మారుతున్న పరిస్థితులు ఉన్నాయి.

నిత్యం ఒక్కొక్కసారి ఓవర్ లోడ్‌తో వెళ్తున్న వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు కారణమవుతూ ప్రాణాలు హరిస్తున్న ఘటనలు కోకొల్లలుగా ఉన్నా అధికార యంత్రాంగం ఈ అంశంపై ఏమాత్రం దృష్టి సారించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### ఓవర్ లోడింగే ప్రధాన కారణం..

జిల్లాలో వాజేడు,వెంకటాపురం,మంగపేట మండలాల పరిధిలో నుండి ములుగు జిల్లా కేంద్రం మీదుగా హైదరాబాద్ కి ఓవర్ లోడ్ తో వెళ్తున్న ఇసుక వాహనాలతో రహదారుల ప్రస్తుత అధ్వాన స్థితికి ఈ ఓవర్ లోడింగే ప్రధాన కారణమని నివేదికలు వెల్లడిస్తున్నా అధికార యంత్రాంగం ఓవర్ లోడ్ నియంత్రణకి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఇంకోవైపు రహదారుల నిర్మాణంలో సరైన ప్రమాణాలను కాంట్రాక్టర్లు పాటించకపోవడంతో కొత్తగా వేసిన రహదారులు సైతం దెబ్బతింటున్నాయి. మంగపేట, ఏటూరునాగారం, వాజేడు, వెంకటాపురం, తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల్లో రహదారుల విధ్వంసానికి ఇదే ప్రధాన కారణం.ఈ దెబ్బతిన్న రహదారుల్లోనే భారీ వాహనాలు నిత్యం వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్న పరిస్థితుల్లో ఇవి మరికాస్త అధ్వాన స్థితికి చేరుకుంటున్నాయి. అధిక లోడ్ కారణంగా రోడ్లపై ఒత్తిడి అధికం కావడంతో ఇవి పూర్తిగా దెబ్బతింటున్నాయి. సాధారణంగా రాష్ట్ర రహదారులు 30 కిలో న్యూటన్ల సామర్థ్యంతో నిర్మిస్తారు. అయితే దీనికి భిన్నంగా వాహనాలు అధిక లోడ్‌తో ప్రయాణాలు సాగిస్తుండటంతో రహదారులపై ఒత్తిడి పడి చిద్రమవుతున్నాయి. పెద్ద పెద్ద కంటైనర్లు,12,14,16,20 టైర్ల వాహనాల్లో రవాణా శాఖ నిబంధనలకు విరుద్ధంగా అధిక బరువును తీసుకువెళ్లడం జిల్లాలో సర్వ సాధారణంగా మారింది. వాస్తవానికి రవాణా శాఖ నిబంధనల ప్రకారం 10 టైర్ల భారీ వాహనంలో కేవలం 25 టన్నుల సరుకును మాత్రమే రవాణా చేయాల్సి ఉండగా దానికి భిన్నంగా 30 నుంచి 35 టన్నుల వరకు రవాణా సాగుతుంది.12 టైర్ల వాహనాల్లో 32 టన్నుల వరకు మాత్రమే అనుమతి ఉండగా 40 నుంచి 45 టన్నుల వరకు సరుకును రవాణా చేస్తున్నారు.

### ప్రమాదాలకు నిలయగా మారిన రహదారిపై గుంటలు...

పసర 163 వ జాతీయ రహదారి గత సంవత్సరం జులై 27వ తేదీన భారీ వర్షాలకు, అభ్యుదయ కాలనీ సమీపంలో భారీ వరద ఉధృతికి జాతీయ రహదారి కొట్టుకపోవడంతో, తాత్కాలిక మరమ్మతులు చేయడంతో జాతీయ రహదారి మధ్యలో గుంతల మయంగా తయారయింది. ముఖ్యంగా గుండ్ల వాగు బ్రిడ్జి ముందు, వరద ఉధృతికి కొట్టుకపోవడంతో, బ్రిడ్జి అవుతల కూడ పెద్ద పెద్ద గుంతలుఏర్పడ్డాయి.అంతేకాకుండా మచ్చాపూర్, చల్వాయి, గోవిందరావుపేట, ప్రభుత్వ కళాశాల, కోటగడ్డ మూలమలుపు,



పసర సెంటె మేరీ స్కూల్,వాటర్ ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో జాతీయ రహదారి నడిరోడ్డు పై ప్రమాదం జరిగితే కానీ తెలియని గుంత ఏర్పడింది.జాతీయ రహదారికి ఇరువైపులా మోరీలు వేయడంతో, మోరీలపై భారీ వాహనాలు వెళ్లడంతో, మోరీలు కుంగిపోవడంతో, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. పసర అభ్యుదయ కాలనీ సమీపంలో చీకటైతే పెద్ద పెద్ద గుంతలు కనిపించకపోవడంతో, గతంలో ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. భద్రాచలం నుండి హనుమకొండ నుండి హైదరాబాదుకు నిరంతరం జాతీయ రహదారి పై అనేక ప్రాంతాల నుండి, బోగత,మల్లూరు,మేడారం లక్నవరంకు, పర్యాటకులు సందర్శిస్తూ ఉంటారు. అయితే గుంతలను తప్పించి వాహనాలను నడపడంతో గత వరుసగా టూ వీలర్ బైక్ లు పై వచ్చే వారికి గుంతలు కనపడక అనేక ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయి.చిన్నపిల్లలు వృద్ధులు పరిస్థితి చెప్పనక్కర్లేదు.వర్షాలు పడిన రోజు ఈ గుంతలలో వాన నీరు నిలబడడంతో ఎక్కడ గుంతలు ఉన్నాయో ఎక్కడ లేవో చూసుకుని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి దాపురించిందని ప్రయాణికులు వాహన దారులు వాపోతున్నారు. రాత్రిపూట కూడా ఈ గుంతల వలన అనేక ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. నిరంతరం ఈ రోడ్డు గుండా ప్రయాణిస్తున్న అధికారులకు ఈ గుంతలు కనపడటం పోవడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.ఈ రోడ్డు నుండి ప్రధాన అధికారులు కలెక్టర్ ,మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు నిరంతరం ప్రయాణిస్తూ ఉంటారు. ఈ రోడ్డుపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే అధికారులు కళ్ళు తెరిచి గుంతలను పూడ్చాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల జాతీయ రహదారిపై ప్రతిపక్ష పార్టీలు ఆందోళనకి సిద్ధమవుతున్నాయి.

# ప్రభుత్వ భూములపై పట్టింపేది

మొదటిపేజీ తరువాయి

మంగపేట మండలంలోని చెరువులు, కొండలు, గుట్టలు, కాలువలు, ప్రభుత్వ, అటవీశాఖ భూములు చాలా వరకు ఆక్రమణలోనే ఉన్నాయి. కమలాపురం నుండి అకినేపల్లి మల్లారం వరకు విలువైన ప్రభుత్వ, అటవీశాఖకు సంబందించిన భూములు అన్యాక్రాంత మయ్యాయి. వాటిని కాపాడాల్సిన సంబందిత అధికారులు తమకు సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మల్లూరు చెరువు, మంగపేట, కమలాపురం పెద్ద చెరువు, రాజుపేట, రమణక్కపేట, తిమ్మంపేట మరి కొన్ని గ్రామాల్లో ఉన్న చెరువులు ఇప్పటికే ఆక్రమణకు గురయ్యాయి అదే విధంగా విలువైన రెవెన్యూ భూములు ఆక్రమణకు గురికావడంతో కొందరు గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేయడంతో వారికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. వారిపై చర్యలు తీసుకుందీ లేదు, ఆభూములను వెనక్కు తీసుకుందీ లేదు. ఈవిధంగా వంలాధి ఎకరాల్లో విలువైన భూములు ఆక్రమణలోనే ఉన్నాయి. అంతెందుకు రెవెన్యూ కార్యాలయం ప్రక్కనే ఎకరాల్లో భూమి ఆక్రమణకు గురైతేనే అధికారులు పట్టించు కోలేదు, ఇక దూరంగా ఉన్న భూములపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారన్నది ప్రశ్నార్ధకంగా మారి ంది. మంగపేట మండలంలోని వందలాధి ఎకరాల్లో ఉన్న అటవీశాఖ భూమిలో చెట్లును నరుక్కుని సాగు చేసుకుంటూ ఉన్న భూమికి రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చారు. ఇక చెరువులు, కుంటలు అయితే చెప్పనవసరం లేదు గతంలో ఎన్ని ఎకరాలు ఉంటే ఇప్పుడు ఎన్ని ఎకరాలు ఉంది అంటే తెలియని పరిస్థితి. రోడ్ల ప్రక్కన విలువైన భూములు వారి పలుకుబడిని ఉపయోగించుకుని ఆభూములు తమవేనని ఆక్రమించుకుని కొంత సాగు చేసుకుంటుండగా, మరి కొన్ని భూముల్లో తాత్కాలికంగా, శాస్వతంగా నిర్మాణాలు చేపట్టారు. మంగపేట సహకార సంఘానికి చెందిన భూమిలో ఒక ప్రైవేట్ వ్యక్తి ఆభూమిని ఆక్రమించుకుని నిర్మాణం చేపట్టారు జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓ, పోలీస్ అధికారులకు పిర్యాదు చేసినా ఫలితం లేదు మంగపేట మండలంలో ఆక్రమణలు ఏవిధంగా ఉన్నాయో దీనిని చూస్తే అర్ధమవుతుంది. ఇంత జరుగుతున్నా సంబందిత అధికారులు ఎందుకు ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారు అన్నది తెలియని పరిస్థితి. అక్రమార్కులపై ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు తెలియాల్సి ఉంది. ఏదైనా ప్రభుత్వ కార్యాలయాలు, నిర్మాణాలు చేపట్టాలన్నా ప్రభుత్వ భూములను వెతికి గుర్తించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి ప్రభుత్వ భూములు ఎక్కడ ఆక్రమణకు గురయ్యాయి. ఎక్కడ ఉన్నాయి గుర్తించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

**వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**రఘునాథపాలెంమండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి**

**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యయసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మంత్రి రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులు రూ.14లక్షలతో మంగ్యా తండాలో చేపట్టిన అంతర్గత సిసిరోడ్డు, డ్రైయిన్ల నిర్మాణ పనులకు రూ.14లక్షలతో కెవి.బంజరలో చేపట్టిన 2 అలతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులకు రూ.29లక్షలతో మూలగూడెంలో చేపట్టిన 4అంతర్గత సిసి రోడ్డు, డ్రైయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రఘునాథపాలెం మండలం వ్యాప్తంగా ఇల్లులేని, గుడిసెలు, రేకులషెడ్డులలో ఉంటున్న పేదల జాబితాను తీసుకోవాలని, ముందస్తుగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకోవడం జరుగుతుందని దశలవారీగా ఇండ్లు లేని వారందరికి ఇండ్లు అందేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రఘునాథపాలెం మండలంలో 72అంగన్‌వాడి కేంద్రాలకు సొంత భవనాలు ఉండాలని, పెండింగ్ లేకుండా అంగన్‌వాడి భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, కొత్త భవనాలు లేని కేంద్రాలకు ప్రతిపాదన సమర్పించాలని, పాఠశాలల అభివృద్ధికి అవసరమైన పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. 2లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామని మంత్రి అన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ పథకం అందుతుందని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రామాలలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, నీళ్లు రోడ్డుపై నిలవకుండా డ్రైయిన్లు కూడా నిర్మిస్తున్నామని, వర్షపు నీరు నేరుగా డ్రైయిన్లకు వచ్చే విధంగా రోడ్ల నిర్మాణం పక్కాగా జరగాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నర్సరీల్లో వాతావరణానికి, ఆయుర్వేదంగా అనుకూలమైన మొక్కలు పెంచాలి

**కొత్తగూడెం, అక్టోబర్ 9 – ప్రభాతవార్త:**

జిల్లాలోని నర్సరీలు, మొరింగా ప్లాంటేషన్, అజోల్ల పెంపకం, కెనాల్ బండ్ ప్లాంటేషన్, మహిళా శక్తి యూనిట్లు, చేపల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, పీఎం విశ్వకర్మ పథకం అమలుపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, ఏపీఎంలు, ఈసీలతో ఐడీవోసీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు., నర్సరీల్లో ఏదో ఒక మొక్కలు కాకుండా వాతావరణం, ఆయుర్వేదంగా అనుకూలమైన మొక్కలు దొరంతో, డెకోమో, యూజీనియా, పండానాజ్, సుబాబులు, వేప, రావి, గానుగ మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని కెనాల్స్ రెండు వైపులా జామాయిల్, బాంబు, సుబాబుల్, యూకలిప్టక్స్ మొక్కలు నాటాలన్నారు. జిల్లాలోని అనిన పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, ఖాళీ ప్రదేశాల్లో మునగ, ఉసిరి, పనస, మారేడు, మేడి, అల్లనేరేడు మొక్కలు నాటాలని సూచించారు. జిల్లాలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు తమ పరిధిలోని గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీల్లో మొక్కలు నాటాలన్నారు. జిల్లాలో 1.63 లక్షల ఎకరాల్లో వరి, 85 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 2 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగు అవుతుందని అన్నారు.



అంతర్ పంటలు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని, రైతులు ప్రత్యామ్నాయంగా డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఆయిల్‌ఫామ్, అంతర్ పంటలుగా మోరింగా సాగు, మునగ సాగు, చేపల పెంపకం, బోర్ ఉన్న పంట పొలాల్లో పందిరి సాగు ద్వారా కూరగాయల పెంపకం చేపట్టడం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని అన్నారు. జిల్లాలో 1.50 లక్షల ఎకరాల్లో మునగ సాగు లక్ష్యంగా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు., జిల్లాలో చేపల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, అజోల్ల పెంపకం, నాటు కోళ్ల పెంపకం, బాతుల పెంపకం ద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చని, దానికి తగిన అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు విశ్వకర్మ పథకంకు 11,500 ధరఖాస్తులు మాత్రమే వచ్చాయని, ప్రతీ పంచాయతీలో 18 కులవృత్తులు చేసే వారందరూ ఈ పతకానికి అర్హులని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, అదనపు డీఆర్‌డీవో రవి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా ఇండస్ట్రీయల్ మేనేజర్ పృధ్వీ, శ్రీనిధి ఆర్ఎం శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పదో వార్డులో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

నర్సంపేట, అక్టోబర్ 9, (ప్రభాతవార్త)



పట్టణంలోని పదో వార్డు పోచమ్మ ఆలయంలో దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమం శ్రీమహా సరస్వతి దేవి మూల నక్షత్రం రోజున సకల జనులు సౌభాగ్యం అష్టఐశ్వర్యలతోటి విద్య బుద్ధితో ఉద్యోగ సమృద్ధి పాడిపంటలతో సకలజనులు ఆనందంగా ఉండాలని చెప్పి ఆ అమ్మవారికి 108 రకాల ప్రీతిపాత్రమైనటువంటి నైవేద్యాలను వార్డులోని స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పోచమన తల్లి మహా ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్ శర్మచే నివేదన చేయడం జరిగింది. అమ్మవారి విగ్రహ దాత కౌన్సిలర్ నాగిశెట్టిపద్మ ప్రసాద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం నియోజకవర్గం వార్డులోని ప్రజలందరు సుఖ సంతోషాలతో అష్టశ్వర్యాలతో పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డులోని అమ్మవారి భక్తులు నాగిశెట్టి ప్రణీత ప్రవీణ్, దాసి గోపి రావిళ్ల పద్మజా ప్రభాకర్, తాళ్లపల్లి కళ్యాని, మామిడాల యాదమ్మ, మామిడాల కవిత, బండి మాధవి, అదర్సండే రమాదేవి, వలుస శారద, కోల పద్మ, బొట్ల రమ్యశ్రీ, వేముల సునీత, పాముసూరి స్వరూప, రాళ్లబండి సరోజన, సూత్రపు సరిత, రావుల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అవతారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

నర్సంపేట, అక్టోబర్ 9, (ప్రభాతవార్త)



నర్సంపేట వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవంలో భాగంగా అమ్మవారు సరస్వతి అవతారంలో భక్తులకు దర్శనమిస్తారు. ఈ రోజు దేవాలయంలో ఘనంగా సరస్వతి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేమిశెట్టి శ్రీను-రమాదేవి, దంపతులు, పిల్లలకు పెద్దలకు నోట్‌బుక్స్ పెన్నులు అందజేశారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే అమలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నల్లబెల్లి, అక్టోబర్ 9, (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు అందించే సంక్షేమ పథకాలే అమలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు తిరుపతిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని రెట్టింపు చేసి ప్రజా ఆరోగ్యమే పరమావధిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. గతంలో ఉన్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పది లక్షల వరకు రెట్టింపు చేసి ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నిరూపించుకుందన్నారు. అనంతరం సంబంధిత బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, బావ్‌సింగ్, బత్తిని మహేషన, మాసంపల్లి ప్రభాకర్, రాజేందర్, సురేష్ పాల్గొన్నారు.



## డీఎస్సి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన గురిజాల యువతులు

నర్సంపేట, అక్టోబర్ 9, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పండుగైన బతుకమ్మకు ఒక రోజు ముందే నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన ఇద్దరు యువతులు మాడిశెట్టి మాధవి, తాళ్లపల్లి సమత ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో ప్రభంజనం సృష్టించి ప్రభుత్వ ఉపాధ్యాయురాల్లుగా ఎన్నికైనట్లు గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక అధ్యక్షులు, వ్యవస్థాపకులు గొలనకొండ వేణు, ప్రధాన కార్యదర్శి చుక్క రాజేందర్‌గౌడ్ బుధవారం మీడియాకు తెలిపారు. గురిజాల గ్రామానికి చెందిన మాడిశెట్టి శ్రీనివాస్- సుజాత దంపతుల కనిష్ట కుమార్తె మాడిశెట్టి మాధవి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు తాళ్లపల్లి రమేష్ భార్య సమత తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఎస్‌జిటి ఫలితాలలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఎన్నికయ్యారు. మాధవి ప్రకటించిన ఫలితాల్లో 100 మార్కులకు 68 మార్కులు రాగా 64 ర్యాంక్ సమతకు 69.23 మార్కులు రాగా 14వ ర్యాంకు రావడంతో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగం సంపాదించారు. దీంతో బతుకమ్మ, దసరా పండుగకు ముందే వారి ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది. వారికి గ్రామ ఉద్యోగ సంఘం, గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## ప్రధాని నరేంద్రమోడికి బిజెపి నాయకుల పాలాభిషేకం

నర్సంపేట, అక్టోబర్ 9, (ప్రభాతవార్త)



పట్టణంలో మాజీ పార్లమెంట్ సభ్యులు డా.అజ్మీర సీతారాంనాయక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడికి బిజెపి నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడి బంజారాల సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు 900 కోట్ల రూపాయలతో నగరా పేరుతో మహారాష్ట్ర రాష్ట్రంలో పొరాగావ్‌లో మ్యూజియం స్థాపన చేశారు. అలాగే సంవత్సరాలుగా దాగి ఉన్న బంజారాల ఇతిహాసాన్ని వెలికి తీసి బంజారాల ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు వివిధ మోర్చాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సీనియర్ నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు, బంజారా సోదరీమణులు, సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి అవాంచనీ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలి

నెక్కొండ, అక్టోబర్ 9, (ప్రభాతవార్త)



ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సద్దుల బతుకమ్మ దసరా వేడుకలను నిర్వహించుకోవాలని నెక్కొండ సిఐ చంద్రమోహన్ అన్నారు. నెక్కొండ మండల ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఎంఆర్వో రాజ్‌కుమార్,ఎంపిడివో దయాకర్, స్పెషల్ ఆఫీసర్ సమక్షంలో సమావేశం నిర్వహించారు. అదేవిధంగా ఎవరు కూడా చెరువు లోపటికి వెళ్లి బతుకమ్మలు వేయకూడదని, మీమీ గ్రామానికి సంబంధించిన గ్రామపంచాయతీ సిబ్బంది వేదయం జరుగుతుంది.అదేవిధంగా దసరా రోజు కూడా మద్యం సేవించి ఏదైనా గొడవలు దిగితే వారిపైన కఠినమైన చర్యలు తీసుకోబడును అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపైన కేసులు నమోదు చేయబడుతాయని కాబట్టి ప్రశాంత వాతావరణంలో సద్దుల బతుకమ్మ దసరాను జరుపుకోవాలని సూచించారు. నెక్కొండ మండల కేంద్రంలో దసరా ఉత్సవ కమిటీతో సమావేశం ఏర్పాటు చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

## ఉప్పరపల్లి విద్య కుసుమాలు రాష్ట్రానికే ఆదర్శం

చెన్నారావుపేట, అక్టోబర్ 9, (ప్రభాతవార్త)

డీఎస్సీలో ఉపాధ్యాయ కొలువులు సాధించిన ఉప్పరపల్లి విద్య కుసుమాలు రాష్ట్రానికే ఆదర్శమని గ్రామ నివాసి, సీనియర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు పులి దేవేందర్ అన్నారు. డీఎస్సీ ఫలితాల్లో గ్రామానికి చెందిన మేర్గు హరి కోన్‌రెడ్డి సమత, బొమ్మన సతీష్, వల్లకొండ శిల్ప, కుక్కల శృతి, పులిచేరు మహేష్, సంగెం కార్తిక్, ఒడె దివ్య అనే 8మంది నిరుద్యోగ యువత ఉపాధ్యాయ కొలువులు సాధించిన విషయం తెలిసిందే. ఈ మేరకు దేవేందర్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వేల మంది ఒకేసారి ఉద్యోగాలు సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. వారి శ్రమ కష్టానికి తగిన ఫలితం లభించిందన్నారు. ఎన్నో ఏండ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూసిన వారికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు. ఇలానే గ్రామంలోని విద్యార్థులు, యువతను వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కాగా ఉపాధ్యాయ కొలువులు సాధించిన వారిని మరోసారి తాము అభినందిస్తున్నామని రాబోయే రోజుల్లో వారు ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అలాగే గ్రామ పెద్దలు గోపాల మహేందర్, కోన్‌రెడ్డి మల్లారెడ్డి, మాటూరి కొమురయ్య, రవికిరణ్, మాడ్గుల కుమార్,ఎండి. షరీఫ్, రాజు, బాబు, బిక్షపతిలు అభినందించారు.

## పిఆర్‌టియు అసోసియేట్ అధ్యక్షుడిగా బుర్ర అజయ్‌కుమార్

చెన్నారావుపేట, అక్టోబర్ 9, (ప్రభాతవార్త)



పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా బుర్ర అజయ్‌కుమార్ ఎన్నికయ్యారు. ఇటీవల రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో జరిగిన రాష్ట్ర శాఖ ఎన్నికల్లో చెన్నారావుపేట మండలంలోని పాతముగ్దుంపురం గ్రామ వాస్తవ్యులు భూపాలపల్లి జిల్లా నుండి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుర్ర అజయ్‌కుమార్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర శాఖలో బాధ్యతలు అప్పగించినందుకు అంతే నమ్మకంతో పిఆర్‌టియు టిఎస్ సంఘం అభివృద్ధికి, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల సాధకు కృషి చేస్తానని తెలిపారు. నా ఎంపికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గఫర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రేగూరి సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కిరణ్‌లను ధన్యవాదాలు తెలిపారు.

## వార్త కథనంతో మమేకమైన వివిధ సంఘాలు

### -బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని ముఖ్యమంత్రికి లేఖ

నల్లబెల్లి, అక్టోబర్ 9, (ప్రభాతవార్త)

మంగళవారం వార్త పత్రికలో అంతుచిక్కని వ్యాధితో అనారోగ్య పాలైన యువకుడు అనే కథనానికి స్పందించిన వివిధ సంఘాల నాయకులు బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని బాధిత సామల యువ తల్లిదండ్రులకు భరోసా నిచ్చే విధంగా ముందుకు రావడం అభినందనీయమని మండల ప్రజలు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సామల యువకు సంబంధించిన అంతు చిక్కని వ్యాధికి శస్త్ర చికిత్స కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పోస్టాఫిస్ ద్వారా బుధవారం లేఖ పంపించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ సుమారు 30లక్షల నుండి 40లక్షల వరకు బాధిత బాలునికి చికిత్స అందాల్సి ఉండగా బాలుడి తల్లిదండ్రులు నిరుపేదలు కావడంతో వారిని ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని విధాలుగా ఆదుకొని ఈ బాలుడికి శస్త్ర చికిత్స చేయించాలని ఆయన కోరారు. ఈ సమస్య పరిష్కారం కోసం బాలుడి నిండు నూరేళ్ల జీవితాన్ని కాపాడేందుకు ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు బట్టు సాంబయ్య పేర్కొన్నారు. వీరి వెంట వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మైలారంలో నేతాజీ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

గణపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని మైలారం గ్రామ నేతాజీ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. సంఘం అధ్యక్షులుగా సబ్బ శ్రీకాంతన గౌడ్, ఉపాధ్యక్షులు గొండ అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బండ్ల భిక్షపతి, సహాయ కార్యదర్శి ముత్యాల అఖిల్, కోశాధికారి చిలుక రాజకుమార్, కార్యవర్గ సభ్యులు పెద్దోజు భార్గవాచారి, మేడిద హరీష్, కందే సదయ్య, గోపరాజు అఖిల్, బూక్య దేవేందర్, దేశిని అజయ్, ముఖ్య య సలహదారులుగా బైరగాని కుమారస్వామి గౌడ్, గొండ రాజసమ్మయ్య, గోవిందం వెంకటరమణ, కండె రవి, ముత్యాల రాజయ్య తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బూక్య సమ్మయ్య, పబ్బ నరేష్, అనుముల రవీందర్, ముత్యాల సంపత్, పి.సుమన్, నరసింహా చారి తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారికి పూజలు

దుగ్గొండి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మండల కేంద్రం తిమ్మంపేట శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సరస్వతి దేవి అవతారంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు రాము, భరద్వాజ్, కడివెండి శివశర్మ, భక్తులు ప్రతాప్, కక్కెర్ల రాజేష్, చెన్నమల్లు, సాంబలక్ష్మి, అజయ్, అలువాల పవన్, రావుల నరేందర్, సునిత తదితరులు పాల్గొన్నారు.

# బాలుడిని ఆశీర్వదించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి

నల్లబెల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన మేడిపల్లి రాజుగౌడ్- ఉమశ్రీ దంపతులు కుమారుడు ధీరజ్ గౌడ్‌ను మొదటి సంవత్సర జన్మదిన వేడుకల సందర్భంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి బుధవారం ఆశీర్వదించారు. వీరి వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజుగౌడ్ కుమారున్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలు

దుగ్గొండి, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వైద్యం సిబ్బంది బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మను ఒక ప్లేట్లో పేర్చి బతుకమ్మను ఒక దగ్గర పెట్టి గౌరమ్మను వేడుకుంటూ ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జాము అంటూ పాటలు పాడి గౌరమ్మను సాగనంపారు. అనంతరం వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డా.దుర్గారాణి, సీహెచ్‌వో సలోమి, పీహెచ్ఎన్ మనోజ, హెచ్ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, స్టాఫ్ నర్సులు సబిత, మంజుల, ఏఎన్ఎంలు బుజ్జమ్మ, సరస్వతి, సునిత, రజిత, ఆశాలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

దుగ్గొండి, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన పులి సూరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. తొగర్రాయి గ్రామానికి చెందిన చిన్న కొమురయ్య రేకంపల్లి గ్రామానికి చెందిన సొల్లేటి మల్లమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. ఇదే గ్రామానికి చెందిన మంద శ్రీను ప్రమాదవశాత్తు కాలు విరగగా నీమ్స్ ఆసుపత్రిలో కాలు ఆపరేషన్ కాగా ఇంటికి రాగానే మండలంలోని నారాయణతండా గ్రామానికి చెందిన వాంకుడోతు రామ్‌దాస్ అనారోగ్యంతో మృతిచెందారు. మృతుని కుటుంబాలకు బుధవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మాజీ సర్పంచ్‌లు ఒడేటి తిరుపతిరెడ్డి, ఇమ్మడి యుగేందర్, మాజీ సర్పంచ్ యాదగిరి సుధాకర్, గుండెకారి రంగారావు, తుమ్మలపల్లి మహేందర్, తోటకూరి రాజు, అశోక్, కామిశెట్టి ప్రశాంత్, తొగరు వెంకటేశ్వర్లు, యాదగిరి మధు తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్‌లో విషాద ఛాయలు

## తల్లి కొడుకు ఒకే రోజు మృతి

భీమదేవరపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త :



ముల్కనూర్‌లో తల్లి కొడుకులు ఒకేరోజు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం చిదురాల లక్ష్మణ్ భార్య అయిన చిదురాల శోభ (48) గత కొంతకాలంగా అనారోగ్యంగా బాధపడుతూ బుధవారం రోజు ఉదయం 9 గంటలకు మృతి చెందింది. మృతురాలుకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడైన చిదురాల సాయి (25) బైక్ మెకానిక్‌గా పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండగా గతసంవత్సరం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ తీవ్ర అనారోగ్యానికి గురై తల్లి మృతి చెందిన నాలుగు గంటలలోపే కుమారుడు మృతి చెందడంతో తల్లి కొడుకు ఒకే రోజు మృతి చెందడం వల్ల అరుదైన ఘటనతో పలువురు నీ కలిసి వేసి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# బి.ఆర్.అంబేద్కర్ ప్రాంగణంలో రావణ వద చేయరాదు

## -ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆదేశాలు జారీ

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రాంగణంలో రావణ వద కార్యక్రమాన్ని ఆపాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ అధికారులకు జారీ చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ప్రాంగణం ఎల్కతుర్తి కూడలి వద్ద రావణ వద చేయరాదని స్థానిక తహిసిల్దార్, ఎస్సై, ఎంపీడీవో కార్యదర్శిలకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, అయినప్పటికీ రావణవధాకు సిద్ధంగా ఉన్నారని, అందుకు హైదరాబాద్ ఉన్న ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు దీని ట్రూ కాపీలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సీపీలకు వివరణ కోసం అందించినట్లు దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూముల సదానందం, మేకల చేరాలు, ముంచ రాజేందర్, ద్యాగాల సారయ్య, గొర్రె థామస్, సాతూరి రాజమౌళి, కార్యన్ సాతూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

రేగొండ, అక్టోబర్ 9, ప్రభాతవార్త



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుని కుటుంబానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు భలేరావు మనోహర్ రావు ఆర్థిక సహాయం చేశారు. మండలంలని నారాయణపురం గ్రామానికి చెందిన రత్న పెద్ద మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని నారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు భలే రావు మనోహర్‌రావు పరామర్శించి రూ. 15 వందలు ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట రత్న సురేష్, రత్న అశోక్, కొత్తకొండ సమ్మయ్య, గణపాక వినోద్ కుమార్, గోపు రాజు, చిలువేరు రమేష్, బొల్లారపు భద్రయ్య, తనుగుల సురేష్ తదితరులు ఉన్నారు.

# పేదరికం జయించి రెండు ఉద్యోగాలు సాధించింది

## టిజిటి గురుకుల,డీఎస్సీలో ఉద్యోగం సాధించిన యువతి

రేగొండ, అక్టోబర్ 9, ప్రభాతవార్త



పట్టుదల కష్టపడే తత్వం ఉంటే ఏదైనా సాధించవచ్చునని నిరూపించింది ఓ యువతి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రంగాపల్లి గ్రామానికి చెందిన బలుగురి నవత రెండు ఉద్యోగాలు సాధించి శభాష్ అనిపించుకుంది. సులోచన ప్రభాకర్ దంపతుల సంతానమైన నవత విద్యార్థి దశ నుంచి చదువుల్లో మంచి ప్రతిభ కనబరిస్తూ అందరి మన్ననాలు పొందుతుంది. తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్తూ నవతను చదివించారు. వివాహం అయిన తన చదువును కొనసాగించారు. డియర్ బిఎడ్‌పిజి పూర్తి చేసిన బలుగూరి నవత పలు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయి రెండు ఉద్యోగాలు సాధించారు. 2013లో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కాగా నవత రెండు కాళ్లు విరిగాయి. అయినా పట్టుదలతో ప్రభుత్వ పోటీ పరీక్షల ప్రిపేర్ అయింది. ఈ ఏడాది విడుదలైన టీజీటీ గురుకుల ఫలితాల్లో ఉద్యోగం సాధించింది. ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో ఎజీటీగా ఉద్యోగం సాధించి శభాష్ అనిపించుకుంది. పేదరికం జయించి రెండు ఉద్యోగాలు సాధించిన నవత తనకు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు, తన భర్త అనిల్ సహకారంతో సాధించానని తెలిపారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

గణపురం,అక్టోబర్ 9,ప్రభాత వార్త



గణపురం మండలంలోని బస్వరాజుపల్లె గ్రామంలో గుడుంబా స్థావరాలపై గణపురం ఎస్సై రేఖ అశోక్,ఎక్సైజ్ శాఖ ఎస్సై లింగా గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం దాడులు నిర్వహించారు.బస్వరాజుపల్లికి చెందిన బానోతు లక్ష్మీ వద్ద 10 లీటర్ల అదే విధంగా గుగులోతు వసంత వద్ద పది లీటర్ల గుడుంబా ,500 లీటర్ల గుడుంబా తయారీ పానకం పట్టుకుని గుడుంబా తయారీ పానకాన్ని ధ్వంసం చేసి గుడుంబా ను సీజ్ చేసి సదరు పానకాన్ని ధ్వంసం చేసి గుడుంబా ను సీజ్ చేసి సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా గణపురం ఎస్సై రేఖ అశోక్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా గుడుంబా తయారు చేసిన విక్రయించిన పోలీసులకు సమాచారాన్ని అందించాలన్నారు. వారి పేర్లను గోప్యంగా ఉంటాయని పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మహిళా ప్రొహిబిషనరీ ఎస్ఐలు ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాల్లో అలవిరిసిన కుసుమాలు

**-'గురువు లేనిదే విద్య లేదంటారు..**
**విద్య లేనిదే గురు కాలేదంటారు'**
**-ఈ రెండింటి అనుసంధానంతోనే**
**గురువు అవుతాడు**







*సంగెం, అక్టోబర్ 9,ప్రభాతవార్త*

తల్లి తండ్రి తర్వాతనే దైవం గురువు అని ప్రేతయుగం నుండి కలియుగం వరకు పురాణ గాదల్లో వింటుంటాము. జీవితాన్ని మలుపు తిప్పేదే గురువు, ఆ గురువే సమాజానికి వెలుగు లంటి జ్ఞాని ఆ జ్ఞాని వద్దనే ఎంతో మంది శిశ్యులు జ్ఞానోదయం పొంది తమ జీవన కుటుంబాల్లో వెలుగులు నింపుతూ వీరు సమాజంలో ఆదర్శ కుటుంబాలుగా రాణిస్తున్నారు. గురువు శిశ్యునికి భోదించిన విద్యను శిశ్యుడు అంతర్మథనంలోకి జీర్ణించుకున్నప్పుడే ఆ విద్యార్థి జ్ఞాన సంపదను పొందగలుగుతాడు. జ్ఞానోదయం పొందడానికి ధనిక వర్గాలు, పేద వర్గాలు అడ్డురావు అలాగనే ఏది పరిస్థితులు ఉన్నా విద్యా బోధనలో ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు కూడా జ్ఞానోదయం జీర్ణించుకోవడానికి తెలివైన విద్యార్థికి అడ్డురావు. పూర్వకాలంలో విద్య మాధ్యమం అందని ద్రాక్షలా ఉండేది. అక్కడక్కడ కొన్ని గ్రామాల్లో కానిబడులు మాత్రమే ఉండేవని పూర్వికుల ద్వారా తెలుస్తుంది. కాని నేడు చదువనేది అంగడి సంతలా మారిపోయింది. ఎక్కడ కొనుక్కున్నా విద్య దొరుకుతుంది.

కాని ఆనాడు ఉద్యోగాలు పిలిచి ఇచ్చే వారని అప్పుడు టీచర్ అంటేనే ఎక్కువ ఆసక్తి చూపే వారు కాదని ఆ రోజుల్లో 7వ తరగతి చదువుకుంటేనే టీచర్ ఉద్యోగం వచ్చేది. నేరుగా ప్రభుత్వ కొలువులో చేరేవారు. అలాంటిది టీచర్ ఉద్యోగం సాధించాలంటే ఎంతో జ్ఞాన సంపదను పొంది అన్ని పోటీ పరీక్షలు నెగ్గిన వారికే టీచర్ కొలువులు గావిస్తున్నారు. అలాంటి జ్ఞాన సంపద పొంది అలవిరిసిన విద్యా కుసుమాలు ప్రభుత్వ ఉపాధ్యాయ కిలువులు సాధించిన సంగెం మండల నిరుపేద కుటుంబాల వివరాలు ఇలా ఉన్నాయి. సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామానికి చెందిన ఓ నిరుపేద ఎస్సీ కుటుంబానికి చెందిన గజ్జెల యాకయ్య-రోజ దంపతుల సరస్వతి పుత్రుడైన గజ్జెల అరుణ్ వరంగల్ జిల్లాలో 112వ ర్యాంకు సాధించి రోస్టర్ ర్యాంక్ 63 సాధించి ఎస్జీటీ టీచర్ కొలువు సాధించి ఎస్సీ కాలనీలో మొదటి సారిగా ప్రభుత్వ ఉపాధ్యాయునిగా నిలిచారు. అరుణ్ తండ్రి గతంలో ప్రభుత్వ టీచర్ ఉద్యోగం కోసం శతవిదాలుగా పోరాడి ఓడిపోయినా తన తండ్రి ఆశయాన్ని కొడుకు నెరవేర్చడంతో తండ్రి యొక్క ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. దీంతో తీగరాజుపల్లి గ్రామస్తులు అరుణ్ సాధించిన ఘనతను అభినందంచారు. అదేవిధంగా సంగెం మండల కేంద్రానికి చెందిన కోతి కొమురయ్య- కోమల దంపతుల కూతురు కే.రవళి 2024వ సంవత్సరంలో వరంగల్ జిల్లాలో బయోమాలిక్ సైన్స్‌లో ఐదవ ర్యాంకు సాధించి సెకండరి గ్రేడ్ ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించింది. ఇదే సంఘం మండల కేంద్రానికి చెందిన వివాహితురాలు వంటింటికే పరిమితం కాకుండా పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే దిశగా రేయింబగళ్లు పుస్తకాలతో కుస్తీ పట్టిన మునుకుంట్ల సృజన సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఉద్యోగం సాధించి కానిస్టేబుల్ అయిన తన భర్త రాజుకు అండగా నిలబడింది. దీంతో పాటు సంగెం మండలం మరో గ్రామానికి చెందిన ఎస్టీ మహిళకు ఎస్జీటీ టీచర్‌గా నియమితులైనట్లు తెలుస్తుంది. ఈ నాలుగు నిరుపేద కుటుంబాలకు చెందిన వారు నిరుపేదలు కావడంతో సంగెం మండల ప్రజలు వీరికి అభినందనలు తెలియజేశారు.

## హన్మకొండ వార్త

## నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన విద్యఫౌండేషన్

*ప్రభాతవార్త- సుబేదారి:*




విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగెం మండలానికి చెందిన నిరుపేద విద్యార్థి బొమ్మగాని నాగరుత్విక్‌గౌడ్‌కు స్టడీ మెటీరియల్ నిమిత్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్, సలహాదారులు గురిజాల తిరుపతిరెడ్డి రూ.10వేల రూపాయల చెక్కులను అందజేశారు. వడ్డెపల్లిలోని ఓయాసిస్ అనాథాశ్రమంలో జరిగిన కార్యక్రమంలో మహేందర్ మాట్లాడుతూ అనారోగ్యంతో నాగరుత్విక్ తండ్రి వినోద్‌కుమార్ మరణించడంతో కుటుంబం ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నదని తెలుసుకున్న ఫౌండేషన్ విద్యార్థికి చేయూతనిచ్చిందని తెలిపారు. సమావేశంలో ఫౌండేషన్ కార్యదర్శి కలకోట్ల సురేందర్, సభ్యులు ఉదయశ్రీ, ప్రభాకర్, కూరపాటి రమేష్, సుధాకర్, స్వరూప, బుచ్చయ్య, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ డ్యూటీ చేసే ఆర్టీసీ సిబ్బందికి భోజన వసతులు ఏర్పాటు చేసిన ఆర్టీసి యాజమాన్యం

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



దసరా పండుగ సందర్భంగా అధిక రద్దీని తట్టుకుంటూ విరామం లేకుండా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసి సిబ్బందికి ప్రత్యేక భోజన వసతి ఏర్పాట్లు చేసినట్లు ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ప్రభాతవార్తకు తెలియజేశారు. దసరా పండుగ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా నిర్విరామంగా వరంగల్ రీజియన్ నుండి అన్ని ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. మహాలక్ష్మి పథకం అమలులో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అధిక బస్సులతో పాటు సిబ్బంది ఎటువంటి సెలవులు పెట్టకుండా ప్రయాణికుల రవాణా సౌకర్యం మెరుగు పరిచేందుకు డబుల్ డ్యూటి చేస్తూ ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పండుగలకు ప్రత్యేక రవాణా ఏర్పాటు చేసి సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించేందుకు సిబ్బంది శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు అలాగే పండుగ తదనంతరం తిరుగు ప్రయాణంలో కూడా ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ప్రాంతాలకు ఈ నెల 20వ తేది వరకు ప్రత్యేక రవాణా ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. ఈ ప్రయాణ సదుపాయాన్ని ప్రజలందరు వినియోగించుకోవాలని ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను దసరా ప్రయాణికులను కోరారు.

## ఊకల్‌గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం

*రాయపర్తి, అక్టోబరు 9 ప్రభాతవార్త :*

రాయపర్తి మండలం బాలాజీతండా (ఊకల్) గ్రామంలో కలియుగ ప్రత్యక్షదైవం శ్రీనివాసుని కల్యాణ మహోత్సవం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండువగా జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హాజరై స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటేశ్వరుడి ఆశీస్సుల వల్లే గెలిచానని, ఆలయ అభివృద్ధికి కృషిచేస్తామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. బ్లాక్ అధ్యక్షులు జాటోతు హమ్యానాయక్, మండలపార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ పండుగ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

**-స్థానిక తహసీల్దార్ కే.సత్యనారాయణ**

*శాయంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త*



శాయంపేట మండల ప్రజలంతా సద్దుల బతుకమ్మ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, సౌకర్యాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని స్థానిక తహసీల్దార్ కే.సత్యనారాయణ అన్నారు. మండలంలోని శాంపేట మైలారం, ఆరెపల్లి గ్రామాల్లో ప్రత్యేక అధికారిగా ఆడపడుచులు ఆడి, పాడే బతుకమ్మ ప్రాంతాలను సమీపంలో లైటింగ్స్ ఏర్పాట్లు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శుల పనితీరుపై తహసీల్దార్ పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు సద్దుల బతుకమ్మ, దసరా పండుగను జరుపుకోవాలని కోరారు. తహసీల్దార్ వెంట మడికొండ రత్నాకర్, మైలారం, ఆరెపల్లి, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## ప్రభాకర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

*రాయపర్తి, అక్టోబరు 9 ప్రభాతవార్త :*



రాయపర్తి మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ నానమ్మ నర్సమ్మ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా బుధవారం ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినిరెడ్డి సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభాకర్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, మండలపార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, మండల ముఖ్యనాయకులు ఏసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ముద్రబోయిన వెంకన్న, చిర్ర మల్లయ్య, భాస్కర్, మచ్చకుమారస్వామి, గజవెల్లి రామశేఖర్, పీరాని ప్రవీణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌పై దాడిని ఖండిస్తున్నాం

**-టీఎన్‌జీవోస్ హనుమకొండ జిల్లా యూనియన్**

*ప్రభాతవార్త- సుబేదారి:*



వరంగల్ తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్‌పై దాడికి ప్రయత్నించిన వారిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని టీఎన్‌జీవోస్ హనుమకొండ జిల్లా యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బతుకమ్మ స్థల పరిశీలన కోసం వెళ్లిన ఇక్బాల్‌పై దాడి చేసి స్థల పరిశీలను అడ్డుకొని విధులను అడ్డుకొని స్థానికులను రెచ్చగొట్టిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలను పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు శ్యాంసుందర్, కత్తి రమేష్, సారంగపాణి, లక్ష్మిప్రసాద్, సురేష్, రాజేష్‌ఖన్నా, భగవాన్‌రెడ్డి, రాజీవ్, పృధ్వి, అనూప్, శ్రీనివాస్, మిస్బా, రాజేశ్వర్‌రెడ్డి, ఎర్ర ప్రగడ తదితరులు పాల్గొన్నారు.

## వేయి స్థలంబాల ఆలయంలో ఎమ్మెల్యే నాయిని ప్రత్యేక పూజలు

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



దేశి శరన్నవరాత్రి సందర్భంగా వేయి స్థలంబాల దేవాలయంలో అమ్మవరికి పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి-నీలిమ దంపతులు సమర్పించారు. అనంతరం శ్రీరుద్రేశ్వరస్వామికి సతీసమేతంగా అభిషేకం నిర్వహించారు. దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి లోక కళ్యాణార్థం ఆలయ సన్నిధిలో గణపతి నవగ్రహ, రుద్ర మహా మంగళ్య చండి హోమం నిర్వహించారు.

# ఆదివాసీ సంఘాలతో ఉపాధ్యాయ సంఘాల సమీక్షా సమావేశం

ఏజెన్సీ విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై న చర్చ

**ములుగు జిల్లా క్రైమ్, అక్టోబర్ 09, ప్రభాతవార్త:** గిరిజన ప్రాంతంలోని విద్యా వ్యవస్థలో ఉన్న సమస్యలతో పాటు గిరిజన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని సమీక్షా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశం మంగళవారం ఏటూరునాగారం ఐటీడీఏలో జరిగింది. ఏజెన్సీ విద్యాశాఖ అధికారి డిడి పోశం ఏకపక్ష నిర్ణయాల కారణంగా గిరిజన ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతోందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోవడంతో ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ ప్రక్రియను ఉద్దేశపూర్వకంగా రెండు నెలలు అయిన పూర్తి చేయలేదన్నారు. డిడి పోశం అలసత్వం కారణంగా సగం విద్యా సంవత్సరం గడిచిపోయిందని అన్నారు. దీనితో విద్యార్థులు నష్టపోయినట్లు వాపోయారు. 30:70 రేషియోలో ప్రమోషన్స్ ఇవ్వకుండా డిడి పోశం అడ్డుపడుతున్నట్లు తెలియజేశారు. డిడి పోశం ఏజెన్సీ విద్యను భ్రష్టు పట్టిస్తున్నట్లు ఆదివాసీ సంఘాల నాయకులు అసహనం వ్యక్తం చేశారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో విద్యార్థులకు నష్టం జరుగుతున్న ఎటువంటి సర్దుబాటు చర్యలు చేపట్టకపోవడంతో ఆయన పైన మండిపడ్డారు. ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పనలో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు అభిప్రాయ పడ్డారు. గత రెండేళ్లలో ఏజెన్సీ విద్య పతనావస్తకు చేరుకుందని



అన్నారు. ప్రాజెక్టు అధికారిని ఏజెన్సీ విద్యాధికారి చర్యలను సమర్ధించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఏజెన్సీ విద్యను బలోపేతం చేసి అడవి బిడ్డల భ్రతుకులను బాగువర్చాల్సిన ఐటీడీఏ అధికారులు పట్టించుకోకపోవడంతో అన్యాయం జరుగుతోందన్నారు. ఏజెన్సీ విద్య బలోపేతానికి అడ్డుగా నిలబడుతున్న డిడి పోశంను తక్షణమే బదిలీ చేయాలని ప్రాజెక్టు అధికారిణి చిత్రా మిశ్రాను ఉపాధ్యాయ, ఆదివాసీ సంఘాల నాయకులు పొడెం రత్నం, బాబు, కొర్స నర్సింహామూర్తి, మడి సాయిబాబా, ఉపాధ్యాయులు పోదెం కృష్ణ ప్రసాద్, గొప్ప సమ్మరావు, పొడెం సమ్మయ్య, సిఆర్‌టి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి దేవి అవతారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

-55 రకాల పిండి వంటలతో అమ్మవారికి నైవేద్యం



**వెంకటాపురం అర్బన్,ప్రభాతవార్త:** దేవీ నవరాత్రుల సందర్భంగా ఏడవ రోజు శ్రీ సరస్వతి దేవి అవతారంలో కనకదుర్గమ్మ తల్లి ప్రత్యేక పూజలు అందుకున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని వేప చెట్టు సెంటర్ వద్ద వెంకటాపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి మహోత్సవాలు ప్రతిరోజు అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఏడవ రోజు బుధవారం సరస్వతి దేవి అవతారంలో ఆర్యవైశ్య సంఘం, మహిళా సోదరీమణులు 55 రకాల పిండివంటలతో అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో దర్శన భాగ్యం కల్పించగా, పూజల అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బడి వయసు పిల్లలకు, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ప్రధాన రహదారి పక్కనే ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ తల్లి దేవీ నవరాత్రుల మహోత్సవాల మండపం వద్ద భక్తులకు పెద్ద ఎత్తున ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈనెల 12వ తేదీన విజయదశమి దసరా పండుగ కావటంతో మండలంలో అనేకచోట్ల దేవి నవరాత్రి మహోత్సవాలు ఉత్సవాలను కమిటీలు ప్రత్యేక పూజలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. సరస్వతి దేవి అవతారంలో అమ్మవారిని అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండటంతో, గ్రామాల్లో దేవీ నవరాత్రి మహోత్సవాలు ఏడవ రోజు అంగరంగ వైభవంగా భక్తి రస సందడితో కొనసాగుతున్నాయి.

# సద్దుల బతుకమ్మకు ముస్తాబైన పెద్ద చెరువు

మూడు రోజులుగా ముమ్మరంగా చేసిన పారిశుద్ధ్య పనులు

సద్దుల బతుకమ్మకు కార్యదర్శి విశేష సేవలు

బతుకమ్మ విగ్రహానికి రంగులు వేసిన చిత్ర కారులు

నేడు ఊరు ఊరంతా తలపై బతుకమ్మలతో కదిలి చెరువు చేరుతారు

**మేడారం,అక్టోబర్ 9, ప్రభాతవార్త:** ఆడ పడుచులు తొమ్మిది రోజుల పాటు ఆడిన సద్దుల బతుకమ్మల సంబరాలకు సన్నద్ధమవుతున్నారు. మండలం లోని కాటాపురం సమీపంలోగల పెద్ద చెరువు వద్ద పూర్వ కాలం నుండి పండుగ సంబరాలు పెద్ద ఎత్తున చేస్తుంటారు. రెండు రోజుల ముందు నుండి గ్రామ పంచాయతీ సిబ్బంది, కారోబార్, కార్యదర్శి అక్కడినే మకాం వేశారు. చెరువు వద్ద విశాలమైన గుట్ట రాళ్లు ఉన్నాయి. ఇక్కడే బతుకమ్మ విగ్రహాన్ని నెలకొల్పారు. సద్దుల బతుకమ్మ పండుగ రోజుకు ముందుగానే బతుకమ్మ విగ్రహానికి చిత్ర కారులు రంగులు వేసి ముస్తాబు చేశారు. మహిళలు బతుకమ్మలు ఆడే ప్రదేశమంతా చెత్తా, చెదారం లేకుండా తొలగించారు. ఆకతాయిలు మద్యం తాగి సీసాలు పగలగొట్టి పడేశారు. ఈ చె త్తనంతా తీసివేసే సమయంలో కారోబార్‌లు, పంచాయతీ సిబ్బంది నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది ఇంత దుర్మార్గమైన పనులుంటాయా ని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండ తీవ్రత ఉ న్నప్పటికీ కార్యదర్శి అక్కడే ఉండి విశేషమైన సేవలందించడం అభినందనీయమని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. ఇదిలా ఉండగా, కాటాపురం గౌడ కాలనీ, బెస్తగుంపు, డబుల్‌బెడ్ రూమ్‌కాలనీ, ఐలాపురం, గంగారం, అన్నారం, పెరకవాడ, ఎస్సీ కాలనీల్లోని తదితర ఏరియాల నుండి, చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వేలాది మంది తరలి వస్తారు. తలపై బతుకమ్మలతో బయలు దేరి డప్పు చప్పులతో పెద్ద చెరువుకు చేరుకుంటారు. నేడు గురువారం అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మను ఆడి పెద్ద చెరువులో గంగమ్మ వడిలోకి సాగనంపుతారు.

# హక్కుల సాధనకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం..



**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), అక్టోబర్ 09, ప్రభాతవార్త :** హక్కుల సాధనకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా అడుగులు వేయాలని దళిత సంఘాల నాయకులు అన్నారు. వెంకటాపురం మండల కేంద్రం రోడ్డు భవనాల విశ్రాంతి భవనంలో కాన్సిరాం 15 వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కాన్సిరాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అంతరం దళిత సంఘాల నాయకులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అంబేద్కర్ సిద్ధాంతాన్ని కాన్సిరాం జీవిత చివరి వరకు కృషి చేసారని వ్యక్తలు అన్నారు. రాజ్యాధికారం వైపు బలహీన వర్గాల ప్రజలు అడుగులు వేయాలని కాన్సిరాం సూచించిన మార్గం అన్నారు. బహుజనరాజ్యాం కోసం 1984 ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున బహుజన సమాజ్ పార్టీ స్థాపించారని అన్నారు. దేశంలో ఒక మహిళను ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్య మంత్రిని చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. దళితులు అందరూ కాన్సిరాం మార్గంలో రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిప్పనపల్లి రాంబాబు, కోదారి ధీరజ్, చెన్నం గోపి, చిట్యాల చక్రి, వంటకాయల్ వెంకటేశ్వర్లు, రమేష్,సాగర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి మాతగా దుర్గామాత



**గోవిందరావుపేట, అక్టోబర్ 09, ప్రభాతవార్త:** దేవినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గోవిందరావుపేట మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయం లోని బుధవారం నాడు దుర్గామాత అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో, అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు అకాష్ శర్మ ఆలయంలో కరీముల్లా శ్రీనివాసరావు, స్వాతి దంప తులు పూజా కార్యక్రమాలు నిర్వహించి వారి కుమార్తె సాయి సామిత్‌రావు, పదిహేనవ పుట్టినరోజు సందర్భంగా అమ్మవారి సన్నిధిలో, ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ పిఎంకె గాంధీ చేతుల మీదుగా శ్రీనివాసరావు స్వాతి దంపతులు, ఆలయంలో కోలాటం వేసే మహిళలకు, చీరలు పంపిణీ చేశారు. అనంతరం పసర గ్రామానికి చెందిన పోతంశెట్టి వెంకట్, లక్ష్మీ దంపతులు, పది చీరలు గోవిందరావుపేట గ్రామానికి చెందిన సూది రెడ్డి జయమ్మ పదిచీరలను అమ్మవారి సన్నిధిలో కోలాటం వేసే మహిళలకు అంద జేశారు. అదేవిధంగా కోలాట మహిళలు దాతలకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో జంపాల సత్యనారాయణ, మాచినేని రాధాకృష్ణ, కస్తూర్తి రామకృష్ణ, రామారావు, పెండ్యర్తి శివాజీ, శ్రీను, నాని, ఉత్సవ కమిటీ వారు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## బతుకమ్మ వేడుకలకు సర్వం సిద్ధం

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు జిల్లా, అక్టోబర్ 09, ప్రభాతవార్త:** బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాకేంద్రంలోని తోపుకుంట చెరువు వద్ద గురువారం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ వేడుకలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోనే మహిళల పండుగని వచ్చే మహిళలకు అన్ని ఏర్పాట్లు పటిష్ఠంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రజలు, ఆటపాటలతో నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఎంపిఓ రహీం పాల్గొన్నారు.

## డిఎస్సీ నియామక పత్రాలు అందుకోవడానికి హైదరాబాద్ తరలి అభ్యర్థులు

*ములుగు జిల్లా, అక్టోబర్ 09, ప్రభాతవార్త :*



2024 డిఎస్సీ నియామక ప్రక్రియలో భాగంగా ములుగు జిల్లా నుండి 178 మంది అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకోవడానికి హైదరాబాద్ ఎల్బీ స్టేడియంకి హాజరు కావడం జరిగింది. వీరిని ఎల్బీ స్టేడియంకి హాజరు కావడం జరిగింది. వీరిని ఎల్బీ స్టేడియంలో జరిగే నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరు కావడానికి ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టిఎస్ ఆధ్వర్యంలో 4 బస్సులు ఏటూరునాగారం, తాడ్వాయి , గోవిందరావుపేట, ములుగు నుండి ఏర్పాటు చేసి అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నలుగురు లైజనింగ్ ఆఫీసర్లు, 8 మంది సహాయ లైనింగ్ ఆఫీసర్లు, ప్రతి బస్సుకి మెడికల్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ఉదయం టిఫిన్ మధ్యాహ్నం మరియు రాత్రి భోజన వసతి ఏర్పాటు చేసి హైదరాబాద్ పంపించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, కలెక్టరేట్ ఏవో రాజ్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్ ప్రత్యక్షంగా పర్యవేక్షించడం జరిగింది.

## బతుకమ్మ పండుగకు ఏర్పాటు పూర్తి



**గోవిందరావుపేట, అక్టోబర్ 09, ప్రభాతవార్త :** గోవిందరావుపేట గ్రామంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎమ్మార్వో సృజన్ కుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శంకర్ తన సిబ్బంది సహాయంతో గత మూడు రోజులుగా గ్రామంలోని దెయ్యాలవాగు దగ్గర బతుకమ్మ ప్రాంగణాన్ని శుభ్రం చేసి, లైటింగ్ ఏర్పాట్లు పూర్తి చేశారు. దెయ్యాల వాగు దగ్గర ఆడే బతుకమ్మ ప్రాంగణంలో లైటింగ్ ఏర్పాటుచేసిన పంచాయతీ కార్యదర్శి శంకర్‌ను గ్రామ పంచాయతీ సిబ్బందిని గ్రామ ప్రజలు అభినందించారు.

# సరస్వతి అవతారంలో దుర్గామాత



### అమ్మవారి సన్నిధిలో మహా అన్నదానం

**గోవిందరావుపేట, అక్టోబర్ 09, ప్రభాతవార్త :** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పసర రామాలయం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత ఏడవ రోజు బుధవారం నాడు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనిమిచ్చింది. సరస్వతి దేవి చదువులతల్లి అని, చదువుల తల్లి రూపంలో కొలువై తీరిన సరస్వతి అమ్మవారి సన్నిధిలో పిల్లల తల్లిదండ్రులు డింగిరి రంగాచార్యుల వారి ఆధ్వర్యంలో ఇరవై ఒక్క మంది పిల్లలకు అక్షర అభ్యాసం నిర్వహించారు. అదే సమయంలోనే పసర ఎస్సై అచ్చు కమలాకర్ వారి కూతురి అక్షర అభ్యాసం ప్రత్యేక పూజ డింగిరి రంగాచార్యులు నిర్వహించినారు. అదేవిధంగా ఆలయ అర్చకుడు డింగిరి రంగాచార్యులు సరస్వతి దేవి హోమం, దేవి హోమం, దుర్గాదేవి హోమాన్ని అర్చకులు హరీష్‌లు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో మహాఅన్నదాన కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పసర సిఐ మాట్లాడుతూ, అన్ని దానాలలో అన్నదానం గొప్పదని ఇలాంటి గొప్ప కార్య క్రమాన్ని, శ్రీ సరస్వతి అవతారంలో దుర్గామాత సన్నిధిలో ప్రారంభించడం ఎంతో సంతోషకరమని, రామాలయ ఉత్సవ కమిటీ వారిని అభినందించారు. ఈ సందర్భంగా రంగాచార్యులు మాట్లాడుతూ, సరస్వతీ చదువుల తల్లి అని, విజ్ఞానం, సంగీతం, కళలకు దేవతగా సరస్వతి దేవిని భక్తితో కొలుస్తారని, ఓం శ్రీ సరస్వతి దేవియే నమ: అనే మంత్రం మంత్రాన్ని భక్తులు మనసులో అనుకోవాలని, సరస్వతీ దేవి అమ్మవారికి అటుకులు, బెల్లం, శనగపప్పు, కొబ్బరి ప్రసాదంతో పాటు దద్దోజనాన్ని నైవేద్యంగా సమర్పించాలని, ఇక సరస్వతి దేవిని తెలుపు రంగు చీరతో అలంకరణ చేస్తారని, అమ్మవారి జన్మ నక్షత్రం మూలా ఈరోజున అమ్మవారిని దర్శించుకుంటే శుభ ఫలితాలు కలుగుతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఇక ఈ రోజు అమ్మవారిని పూజించడం వల్ల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని శరణ్నవరాత్రుల్లో మూల నక్షత్రం రోజు సరస్వతి దేవిని ఆరాధిస్తారు. సప్తమి తిథి, సరస్వతి అమ్మవారి రోజు అని, ఇక అష్టమి దుర్గాదేవి, నవమి మహర్నవమి మహిషాసుర మర్దిని పూజిస్తారని అన్నారు. రామాలయ కమిటీ బూర సురేందర్ గౌడ్, ముద్దబోయిన రాము, దీపాక కృష్ణ, జాడి వెంకట్, పులిగుజ్జు వెంకన్న, బొమ్మగాని శ్రీనివాస్, దిడ్డి మోహన్‌రావు, ఏకుల ధనుంజయ, బుర్ర వేణుగౌడ్, గండు రాంబాబు, మడిపల్లి శ్యామ్, డాక్టర్ కుమారస్వామి, యనమద్దినేని శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్, భక్తులు భారి ఎత్తున పాల్గొన్నారు.




# క్రికెట్ బ్యాట్ పట్టిన జిల్లా ఎస్పి శబరీష్

### విజయం కైవశం చేసుకున్న పోలీసులు

### వికలాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేసిన ఎస్పి



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 09, ప్రభాతవార్త:** హోప్ స్వచ్ఛంధ సంస్థ నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో భాగంగా బుధవారం స్థానిక జెడ్పిఎస్ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ములుగు జిల్లా పోలీస్ వర్సెస్, ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ చారిటీ మ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పి డా. శబరీష్ బ్యాట్ పట్టి క్రికెట్ ఆడి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ మ్యాచ్‌లో జిల్లా పోలీస్ విభాగం వారు విజయాన్ని కైవశం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల భారిన పడకుండా ఉండేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. హోప్ స్వచ్ఛంద సంస్థ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని, మునుముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా పోలీస్ యంత్రాంగా తరుపున ముగ్గురు వికలాంగులకు మూడు వీల్ చైర్స్‌ను ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు దనసరి సూర్య, హోప్ స్వచ్ఛంధ సంస్థలు రూ. 20 వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హోప్ స్వచ్ఛంధ సంస్థ సభ్యులు,మాజీ జెడ్పికో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న కాంగ్రెస్ నాయకులు, కర్యాకర్తలు, పోలీస్ సిబ్బంది, క్రీడా కారులు పాల్గొన్నారు.



# ఎన్నో ఏళ్లగా గాలికి వదిలిన కాంబోజా చెరువు

### కాకతీయులు నిర్మించిన ఈ చెరువు పనులను పట్టించుకునేవారే లేరు

### మత్తడి తూము పాడై నీరు పొలాలకు చేరడం లేదు

### కాల్వల్లో పిచ్చి మొక్కలు మొలిచి అధ్వాన్నంగా మారింది

### ఎంఐ అధికారులైనా చెరువుపై కన్నెత్తి చూడటంలేదని ఆరోపణలు

### 500 ఎకరాల భూములున్నా 100 ఎకరాల్లో మాత్రమే సాగు





**మేడారం,అక్టోబర్ 9, ప్రభాతవార్త:** కాకతీయులు నిర్మించిన ఈ చెరువు అధికారులు గాలికి వదిలేశారు. ఎన్నో ఏళ్లగా చెరువు మరమ్మతులకు నోచుకోవడం లేదు. పనులను పట్టించుకునే మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్నటువంటి నర్సింగాపురం కాంబోజా చెరువును అధికారులు చాలా కాలంగా పట్టించుకోవడం లేదు. ఈ చెరువుకు రెండు వైపులా గుట్టలు ఉండగా, ఎల్లకాలం జీవనాదిగా వాగు ప్రవహిస్తుంది. రెండు గుట్టల సందున మట్టితో ఆనకట్టలా కట్టారు. నీరంతా వృధాగా పోకుండా నిల్వ ఉండేది. కాకతీయుల కాలంలో వర్షాలు కురవక పంటలు పండలేదు. కరువు ఏర్పడటంతో ఈ ప్రాంత ప్రజలంతా ఆ కలితో అలమటించారు. కాకతీయులు నిర్మించిన చెరువు వల్ల నీరు నిల్వ అయిందని పూర్వకాల పెద్దలు తెలియజేశారు. ఆ కాలంలో ఇప్పటి ములుగు జిల్లా ఏరియా అంతా చిన్న చిన్న గ్రామాలుగా సామంతరాజు కొందరు పరిపాలించారు. కాటాపురం ఏరియాను కొర్నిబెల్లి బుచ్చయ్య, నర్సింగాపురం ఏరియాను కాంబోజ రాజు, మేడారం ఏరియాను మేడ రాజు అనే కోయ దొరలు పరిపాలించారు . ఈ విధంగా కాకతీయుల కింద ఉండేదని తెలిపారు. నర్సింగాపురంలో రైతుల భూములు సాగుబడికి లేక , మరోవైపు చెరువు లేక పోవడంతో ఈ చెరువును నిర్మించారని తెలిపారు. 12వ శతాబ్దం నాటి ఈ చెరువు 10 ఏళ్ల క్రిందట మరమ్మతు పనులు చేపట్టారు. పనులు సక్రమంగా లేక మత్తడి పాడై తూము లీకేజి అయి నీళ్లు పోతున్నాయి. పిచ్చి మొక్కలు మొలచి కాల్వలు పని చేయడం లేదని రైతులు అంటున్నారు. ఈ చెరువు కింద 500 ఎకరాల భూములున్నాయి. కానీ నీళ్ల లేక 100 ఎకరాలు మాత్రమే సాగవుతున్నాయి. సాగునీటి శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చెరువును పట్టించుకోవడం లేదంటున్నారు. పొలాలు సాగుబడి కోల్పోతున్నాయి. రైతులంతా ఆరుతడి పంటలవైపు మొగ్గు చూపుతున్నారు. వర్షాలు కురిస్తేనే పంటలు పండుతాయి. జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ కానీ, మంత్రి సీతక్క గానీ దృష్టి పెడితే ఈ చెరువు మరమ్మతుకు నోచుకుంటుందని రైతులు అంటున్నారు. ఎన్నో ఏళ్లగా పరిష్కారం కాని సమస్య పరిష్కరానికి వస్తుందని అంటున్నారు.

# నేత్ర పర్వంగా లక్ష పుష్పార్చన

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 09, ప్రభాతవార్త:** స్థానిక శ్రీ సాయిబాబా ఆలయంలో లక్ష పుష్పార్చణ కార్యక్రమం నేత్ర పర్వంగా సాగింది. ఈ సందర్భంగా స్థానిక బొడ్రాయి నుండి మహిళలు, సాయి భక్తులు, మంగళ వాయిధ్యాలతో కోలాటాలు, నృత్యాల నడుమ ఊరేగింపుగా లక్ష పుష్పాలతో పుర వీధుల నుండి బయలుదేరి సాయి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం లక్ష పుష్పాల దాత మంచాల పవణ్ కుమార్, రోజా రాణి దంపతులు మరియు సాయి భక్తుల కోలా:హలం నడుమ అర్చకులు భాను ప్రకాష్ శర్మ బృంధంచే అమ్మవారికి శాస్త్రోక్తంగా లక్ష పుష్పాలతో విశేష పూజలు నిర్వహించారు. శ్రీ దేవి శరన్నవరాత్రులలో భాగంగా 7వ అమ్మవారు సరస్వతి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకొని కోరిన కోర్కెలు నెరవేర్చాలని ప్రార్ధించారు. పూజల అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలను అందజేశారు. దేవి శరన్నవరాత్రుల వేడుకలకు సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలకరించి విద్యుత్ దీపాలు, తోరణాలతో ప్రత్యేక అలంకరణలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి బచ్చు సతీష్ కుమార్, కోశాధికారి చిందుకూరి వెంకట్రావు, గంజి రమేష్, గాడి చర్ల రాజశేఖరన, బాబా ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు బచ్చు సత్యనారాయణ, వెలగందుల మాధవ్, మైనర్ బాబు, నర్సింహాచారి, గూడూరు బాలయ్య, సాయి మహేష్, సాయి భక్తులు పాల్గొన్నారు.



# విద్యాభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న డీడీని వెంటనే తొలగించాలి

### లేనిపక్షంలో దశలవారిగా పోరాటం ఉధృతం

### ఆదివాసీ ప్రజా సంఘాలు

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 09, ప్రభాతవార్త:** గిరిజనుల విద్యాభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న ఐటిడిఏ డీడీ పోచంను వెంటనే విధుల్లో నుండి తొలగించాలని ఆదివాసీ ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో ఆదివాసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పోదెం రత్నం అధ్యక్షతన అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ డీడీ పోచం నిర్లక్ష్యంతో ఏజెన్సీ ప్రాంతంలో విద్యా వ్యవస్థ కుంటుపడుతుందని మండి పడ్డారు. గిరిజనుల విద్యను ప్రోత్సహించాల్సిన అధికారే కమిషన్‌ల మత్తులో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల భవిష్యత్‌పై చెలగాట మాడు తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. విద్యా పథకాలు అమలు చేయడంలో నిర్లక్ష్య దోరణితో ఉపాధ్యాయ, ఉద్యోగులు, సర్వీస్ రూల్స్‌కు వ్యతిరేఖంగా పని చేస్తున్నారని దుయ్యబట్టారు. మంత్రి సీతక్క, కమిషనర్, పీవో ఆదేశాలను కూడా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న డీడీని తక్షణమే విధుల నుండి తొలగించాలని, తొలగించే వరకు దశల వారిగా పోరాటం చేపడ తామని ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ప్రజా సంఘాలు తీర్మాణం చేశాయి. ఈ కార్యక్రమంలో గిరిజనసంక్షేమ శాఖ ఉపాధ్యాయల సంఘాల జేఏసి మరియు తుడుం దెబ్బ ఆదివాసీ నవ నిర్మాణ సేన, ఆదివాసీ సంక్షేమ పరిషత్, తెలంగాణ గిరిజన సంఘం, గోండన పరిషత్ నాయకులు పోదెం రత్నం, పోదెం బాబు, మడి సాయిబాబా, పోదెం కృష్ణ ప్రసాద్, రాజేష్, నర్సింహ మూర్తి, నాగరాజు, జనార్ధన్, మహేష్, చిరంజీవి, లక్ష్మీ నారాయణ, రవీందర్, సమ్మారావ్, సమ్మయ్య, సంతోష్,పాల్గొన్నారు.



# యాట పోతులకు భలే గిరాకి

## కిటకిటలాడిన వారాంతపు సంత
## పండగల కోసం భారీ కొనుగోళ్లు

**గూడూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

తెలంగాణ సాంప్రదాయ భారీ పండుగల నేపథ్యంలో బుధవారం జరిగిన గూడూరు వారాంతపు సంత జనంతో కిటకిటలాడింది. ఉదయం నుండి రాత్రి వరకు సంతలో కొనుగోళ్లు భారీగా కొనసాగాయి. రెండు ప్రధాన పండుగలకు ఒక రోజు ముందే సంత కావడంతో పండుగ సరుకులు తీసుకునేవారికి ఇది బాగా కలిసొచ్చింది. పైగా మాంసం ప్రియులకు అతి ప్రియమైన దసరా పండుగ కూడా ఈనెల 12న ఉన్నందున మేక, గొర్రె పోతుల బేరం పెద్దెత్తున జరిగింది. పండుగ పూట మాంసం విక్రయ దుకాణాల్లో కాకుండా పది మంది కలిసి ఒక యాటపోతును కొని మాంసం పోగులు వేసుకోవడం గ్రామీణ ప్రాంత సాంప్రదాయమన్న విషయం మనకందరికి తెలిసిందే. దసరా సందర్భంగా సంతలో ఈ యాటపోతుల గిరాకీ భారీగా కనిపించింది. డిమాండ్ కూడా ఎక్కువగానే పలికింది. వివిధ గ్రామాల నుండి గొర్రెలు, మేకల వ్యాపారులు పెద్ద మొత్తంలో వాటిని సంతకు తోలకొచ్చారు. ఎక్కువగా పోతులే సంతలో దర్శనమిచ్చాయి. అయితే పండుగ దృష్ట్యా సాధారణం కన్నా ధరలు ఎక్కువగా చెప్పి విక్రయించారు. మామూలుగా పది కిలోలు మాంసం లభించే యాటపోతు



సాధారణంగా రూ.8 వేల వరకు విక్రయించే వారు. కాని బుధవారం సంతలో ఆ ధర గరిష్టంగా రూ.12 వేల వరకు చేరింది. ఎక్కువ ధరలు పెట్టి కొనలేక కొంతమంది వెనక్కుతగ్గడంతో అమ్ముకుందామని ఆశతో యాటపోతులతో వచ్చిన వారు నిరాశతో జీవాలను తీసుకొని ఇంటిముఖం పట్టిన దృశ్యాలు కూడా కనిపించాయి. వీటి పరిస్థితి ఇలా ఉంటే నిత్యావసర సరుకులు, కూరగాయలు, కాస్మోటిక్స్, పూలు, పండ్లు, గాజుల అమ్మకాలు కూడా బాగానే జరిగాయి. ఈనెల 10న సద్దుల బతుకమ్మ వేడుకలు ఉన్నందున సంతలో పూలు కూడా పెద్దమొత్తంలో అమ్ముడుపోయాయి. మొత్తానికి సద్దుల బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో బుధవారం నాటి గూడూరు వారాంతపు సంత రద్దీరద్దీగా నడిచింది.

# సింగరేణి సెక్యూరిటి ఆఫీసర్ బదిలీ

## బదిలీ రద్దు కోసం సదరు అధికారి తీవ్ర ప్రయత్నాలు.. బదిలీ వెనుక అనేక కారణాలు...?

**భూపాలపల్లి, అక్టోబర్09, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియా సింగరేణి సెక్యూరిటి ఆఫీసర్ రవిని శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. భూపాలపల్లి ఏరియాలో కొనసాగటం కోసం సదరు అధికారి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఆయన బదిలీ వెనుక అనేక కారణాలు ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. అందిన కాడికి దండుకోవటంకు అలవాటు పడిన సదరు అధికారి విషయంలో సింగరేణి ఉన్నతాధికారులకు పిర్యాదులు అందటంతో విచారణకు ఆదేశాలు ఇవ్వగా విజిలెన్స్ విభాగం భూపాలపల్లి కోల్‌బెల్ట్ ప్రాంతంలో విచారణ చేపట్టింది. ఈ క్రమంలో అనేకమైన విషయాలు బయటపడినట్లు సమాచారం. భూపాలపల్లి ఏరియాలోని కేఎల్‌పిలో అండర్ మేనేజర్‌గా పనిచేస్తున్న సదరు అధికారి ఏరియా స్థాయి అధికారులను మచ్చిక చేసుకొని ఏరియా సెక్యూరిటి ఆఫీసర్‌గా పోస్టింగ్ చేపట్టారు. వాస్తవానికి సెక్యూరిటి ఆఫీసర్‌గా అండర్ మేనేజర్‌కు ఏ మాత్రం అర్హతలు లేనప్పటికి పలుకుబడిని ఉపయోగించుకొని పోస్టింగ్‌ను దక్కించుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. భూపాలపల్లి ఏరియాలో సెక్యూరిటి అధికారిగా పోస్టింగ్ తీసుకున్న అనంతరం పలు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఏరియాలో 10కి పైగా పాత ఇనుప సామానుల దుకాణాలు ఉండగా వారి నుండి నెలకు రూ. 20 వేలకు పైగా వసూలు చేయటంతో పాటు ఆయా దుకాణాల నుండి ఇతర ప్రాంతాలకు లోడులను పంపించే క్రమంలో సింగరేణికి చెందిన స్క్రాఫ్‌తో పాటు ఇతర కేబుల్ తదితర ఇనుప సామాగ్రి తరలిస్తున్నా పట్టించుకోలేదనే అరోపణలు ఉన్నాయి. అంతే కాకుండా భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద ఇసుక, బొగ్గు, స్క్రాప్ దొంగతనాలు అనేకం జరినప్పటికి అరికట్టకుండా ప్రేక్షక పాత్ర పోషించినట్లు, ప్రవేట్ సెక్యూరిటి గార్డుల నుండి మస్టర్ల పేరుతో దండుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు విజిలెన్స్ విభాగంకు చెందిన అధికారులు విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వటంతో గతంలో పనిచేసిన అండర్ మేనేజర్‌గా కొనసాగిస్తూ శ్రీరాంపూర్ ఏరియాలోని ఓసీపి 02కు బదిలీ చేశారు. కాగా బదిలీని రద్దు చేసుకునేందుకు సదరు అధికారి అధికార పార్టీ ఎంఎల్‌ఎను కలసి భూపాలపల్లిలో కొనసాగటంకు సహకరించాలని కోరగా ఆ పార్టీ అనుబంద కార్మిక సంఘంకు చెందిన నాయకులు అడ్డుకున్నట్లు సమాచారం. కాగా సదరు అధికారి త్వరలో భూపాలపల్లి నుండి రిలీవ్ కానున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఈ విషయంలో జీఎం సయ్యద్ హబీభ్‌హుస్సేన్‌ను వివరణ కోరగా సెక్యూరిటి అధికారి రవిని బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని వెల్లడించారు. ఎందుకు చేశారనే విషయం తమ దృష్టికి రాలేదన్నారు.

# వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**జనగామ టౌన్, అక్టోబరు 9 ప్రభాతవార్త :**

వైద్యసిబ్బంది పేషెంట్లకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. జనగామ మండలం ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామంలోని ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించారు. ఈసందర్భంగా ఆస్పత్రి నిర్వహణ తీరును పరిశీలించి సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యసిబ్బంది పేషెంట్‌లకు అందుబాటులో ఉండాలన్నారు. పేషెంట్లు ఎక్కువగా ఏయే ప్రాంతాల నుంచి





వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోఉన్నవారే ఎక్కువగా వైద్యసేవలు పొందుతున్నారని, పెంబర్తి, పెద్దపహాడ్, సిద్దెంకి గ్రామాల నుంచి కూడా పేషెంట్లు వస్తుంటారని వైద్యసిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. ఈసందర్భంగా ఓపీ రిజిష్టర్‌ను పరిశీలిస్తూ ఓపీ పెంచాలన్నారు. పేషెంట్ల వివరాలు పరిశీలిస్తూ పేషంట్ల పేర్లను, సెల్ నంబర్ వంటి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అనంతరం జనగామ ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. కోర్టు కేసులపై సమీక్షిస్తూ కోర్టుపరిధిలోని లోకాయుక్తా, భూ సమస్యలు, భూసర్వేలపై ఉన్న అన్ని కోర్టు కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ కొమురయ్య,వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీజే యూనియన్ సభ్యుల వినతి



**తరిగొప్పుల, అక్టోబరు 9 ప్రభాతవార్త :**

వరంగల్ కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్ వినియోగం నిషేధంను తొలగించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ నాగేశ్వరచారికి డీజేసౌండ్‌సన యూనియన్ తరిగొప్పుల మండల అధ్యక్షుడు సభావట్ అల్పతినాయక్ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా అల్పతినాయక్ మాట్లాడుతూ గత కొద్దిసంవత్సరాలుగా తాము డీజే సౌండ్‌స వృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నామని, డీజే సౌండ్ నిషేధంపై వస్తున్న వార్తలు మమ్ములను కలచివేస్తున్నాయని, ఏ చిన్న కార్యక్రమాలకైనా సౌండ్స్ అవసరం తప్పనిసరి అని, తమపై దయతలచి నిబంధనలతో కూడిన అనుమతి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో భూక్యశ్రీకాంత్, పుల్లూరి శివ,రంజిత్ పాల్గొన్నారు.

# జనగామ డీసీపీ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లాకేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన బతుకమ్మ వేడుకల్లో డీసీపీ రాజమహేంద్రనాయక్ సతీమణి సరితతోపాటు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకల్లో బతుకమ్మ ఆటలాడి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏసీపీ పార్థసారథి, పట్టణ సీఐ దామోదర్‌రెడ్డి, జనగామ ఎస్ఐ మాచర్ల శ్వేత, ఆర్‌టీఓ అధికారిని సౌజన్య, తరిగొప్పుల ఎస్ఐ అయ్యాల శ్వేత, భరోసా ఎస్ఐ లక్ష్మి, మహిళా కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐను కలిసిన కాంగ్రెస్‌నాయకులు..



**బచ్చన్నపేట, అక్టోబరు 9 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ హమీద్‌ను కాంగ్రెస్‌నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యానాథ్, ఆముదాల మల్లారెడ్డి, పిస్నింటి బాపురెడ్డి, దిడిగె రమేష్, నీల పాపయ్య, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి ప్రత్యేకపూజలు చేసిన ఎమ్మెల్యే



**దేవరుప్పుల, అక్టోబరు 9 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలోని చెరువు కెనాల్ కాలువ ద్వారా నింపబడి మత్తిడి పోస్తున్న సందర్భంగా స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినిరెడ్డి సింగరాజుపల్లి చెరువు దగ్గర ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి గంగమ్మ తల్లికి హారతిపట్టి పూలను సమర్పించారు. అనంతరం బంజర గ్రామం మీదుగా వెళ్లుతున్న కెనాల్ కాలువలో నీటిని పరిశీలించి నీటి ఫ్లోను పెంచాలని, మండలంలోని అన్ని గ్రామాల చెరువులను త్వరగా నింపాలని అధికారులకు ఆదేశించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్లశ్రీరామ్, జిల్లా నాయకులు మండల నాయకులు యూత్‌నాయకులు, సోషల్‌మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనుల్లో నిర్దేశిత ప్రమాణాలు పాటించాలి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**బిల్లులు చెల్లింపులకై క్షేత్రస్థాయి పరిశీలనలు**

**వ్యాపార అనుమతి పొందని దుకాణాలకు పెనాల్టీ విధించాలని ఆదేశం**





**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరంలో అభివృద్ధి పనుల్లో భాగంగా ఇంజనీరింగ్ సంబంధిత నిర్మాణ పనుల్లో నిర్దేశిత ప్రమాణాలు పాటించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు అభివృద్ధి పనులు పూర్తయి బిల్లులు చెల్లింపు కోసం సిద్ధంగా ఉన్న వివిధ అభివృద్ధి పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా హన్మకొండ పరిధిలోని హంటర్ రోడ్డులోని దుర్గాదేవి కాలనీ, ప్రశాంత నగర్ కాలనీ, ఫేజ్-3, లోటస్ కాలనీ, వంగా పహాడ్‌లోని కమ్యూనిటీ హాల్, యాదవ నగర్ ప్రాంతంలో నిర్మిత రోడ్డును కొలతలు వేసి పరిశీలించారు. వంగపహాడ్‌లో నిర్మించిన ఎస్‌సి కమ్యూనిటీ హాల్ పెయింటింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వరంగల్ ప్రాంతంలోని స్థంభం పల్లి, గాడిపెల్లి, నక్కలపెల్లి, శంభునిపేట్, రంగసాయిపేట్ ప్రాంతంలో పర్యటించి కొలతలు వేసి డ్రైన్‌లు, సిసిరోడ్డుల పొడవు, వెడల్పుతో పాటు నాణ్యతను ఎంబి బుక్‌తో సరిపోల్చి పరిశీలించారు. అనంతరం హంటర్ రోడ్డులో పర్యటించి వివిధ దుకాణాల ట్రేడ్ లైసెన్సులు తనిఖీ చేసిన కమిషనర్ ట్రేడ్ లైసెన్సులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న మారుతి సుజుకి షోరూం, టైల్స్ దుకాణంతో పాటు పెట్రోల్‌బంక్ వారికి పెనాల్టీలు విధించాలని ఎంహెచ్‌ఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రాజయ్య, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, ఇన్‌ఛార్జి ఈఈ సంతోష్‌బాబు, డి.ఈలు ఆజ్మీరా శ్రీకాంత్, రవికిరణ్, శానిటరీ సూపర్‌వైజర్లు భాస్కర్, నరేందర్, ఏఈలు రాగి శ్రీకాంత్, మేనక, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు బాషా నాయక్, తదితరులు పాల్గొన్నారు.




# దేవీ నవరాత్రుల్లో కార్పొరేటర్ కల్పన నవీన్ దంపతుల ప్రత్యేక పూజలు

**మహాఅన్నదానం**

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 09, ప్రభాతవార్త**



వరంగల్ నగరం 28వ డివిజన్‌లోని పిన్నవారి వీధిలో స్థానిక కార్పొరేటర్ గండె కల్పన నవీన్ ఆధ్వర్యంలో శ్రీదేవి నవరాత్రులు అంత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. నిత్యం అమ్మవారికి వివిధ రకాల నైవేద్యాలు ప్రత్యేక వంటకాలతో మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి పూలమొక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**బచ్చన్నపేట, అక్టోబరు 9 ప్రభాతవార్త :**

కాంగ్రెస్‌పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా జరిపారు. జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు పాల్గొన్నవారు మహిళా విభాగం అధ్యక్షురాలు బడికె ఇందిర, ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీరెడ్డి, జనగామ మండల అధ్యక్షురాలు జయ, పట్టణ అధ్యక్షురాలు అనిత, సుమలత, లక్ష్మి, రేణుక, శ్రీలత, రేణుక తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు




**నడికూడ,ప్రభాతవార్త:**

బతుకమ్మ పండుగ సందర్భంగా నడికూడ మండల పరిదిలోని గ్రామాలలో బతుకమ్మ ఆడుకునే ప్రాంతాలలో ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.గ్రామాల్లో పాలకవర్గం లేకపోవడంతో గ్రామాధికారులు పనులు దగ్గరుండి చేయిస్తున్నారు.బతుకమ్మ ఆడుకునే ప్రాంతాల్లో చదును చేసి లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.గ్రామాల్లో స్పెషల్ అధికారులు కూడా చేస్తున్న పనులను పర్యవేక్షిస్తున్నారు.గ్రామాలలోని మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.

# పరీక్ష రాస్తే.. ఉద్యోగం రావాల్సిందే

**ముచ్చటగా మూడో ఉద్యోగం -జల్లి యువకుడి ప్రతిభ**



**చెన్నారావుపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

మట్టిలో మాణిక్యం అన్న చందంలాగా ఆ యువకుడి యొక్క ప్రతిభ పట్టుదల ముందు ఎంత కష్టమైన సాధించగలడు అనడానికి మండలంలోని జల్లి గ్రామ యువకుడని చెప్పవచ్చు. జల్లి గ్రామానికి చెందిన ముత్యాల సురేష్ అనే యువకుడు పాఠశాల స్థాయి నుండే ప్రతిభను చాటుకుంటూ అంచెలంచెలుగా ఉన్నత చదువులకు ఎదిగాడు.

**ముచ్చటగా మూడు ఉద్యోగాలు....**

కాగా యువకుడు సురేష్ ఇప్పటికే ముచ్చటగా మూడు ఉద్యోగాలు సాధించాడు. ముందుగా గత నాలుగు సంవత్సరాల క్రితం పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగానికి ఎంపికై నెక్కొండ మండలం చిన్నకొర్పోలు గ్రామ కార్యదర్శిగా పనిచేశాడు. అంతటితో ఆగకుండా అతను గత గురుకుల ఉపాధ్యాయుడిగా ఎంపికై కొన్ని నెలల పాటు పనిచేశాడన్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ పరీక్షల్లో సురేష్ మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు. స్కూల్ అసిస్టెంట్‌గా ఎన్నికైన సురేష్‌ను బుదవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి సమక్షంలో నియామకపు పత్రాలు అందుకున్నారు. కాగా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా మూడు ఉద్యోగాలు సాధించడంతో అతనిని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు సంతోషం వ్యక్తం చేసి అభినందించారు.

**చెన్నారావుపేట యువకుడు స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపిక....**

కాగా మండలంలో ఉపాధ్యాయ కొలువుల పరంపర కొనసాగుతుందని చెప్పవచ్చు. ఇదే క్రమంలో చెన్నారావుపేట గ్రామానికి చెందిన హంస రామకృష్ణ అనే యువకుడు డీఎస్సీలో సోషల్ స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికైనట్లు స్థానికులు తెలిపారు. వికలాంగుల కోట ప్రత్యేక కేటగిరిలో వరంగల్ జిల్లాలోనే ఉద్యోగం లభించిందన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి సమక్షంలో ఉపాధ్యాయ నియామకపు పత్రాలు అందుకున్నారు. ఉపాధ్యాయ కొలువు సాధించడం పట్ల స్థానికులు, బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# ప్రభాకర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



**రాయపర్తి, అక్టోబరు 9 ప్రభాతవార్త :**

రాయపర్తి మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ నానమ్మ నర్సమ్మ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా బుధవారం ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినిరెడ్డి సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభాకర్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, మండలపార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, మండల ముఖ్యనాయకులు ఏసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ముద్రబోయిన వెంకన్న, చిర్ర మల్లయ్య, భాస్కర్, మచ్చకుమారస్వామి, గజవెల్లి రామశేఖర్, పీరాని ప్రవీణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అమ్మబావి ఉప్పలమ్మ దేవాలయ ఈవోగా రాములు

**జనగామ టౌన్, అక్టోబరు 9 ప్రభాతవార్త :**

జనగామ పట్టణంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో ఉన్న అమ్మబావి ఉప్పలమ్మ దేవాలయంలో నూతన కార్యనిర్వహణాధికారిగా కొండబోయిన రాములు బాధ్యతలు స్వీకరించారు. జీడికల్ రామచంద్రస్వామి దేవాలయంలో పనిచేస్తున్న రాములు పధోన్నతిపై కార్యనిర్వహణాధికారిగా ఈ దేవాలయానికి వచ్చారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి పవన్‌శర్మ, జీడికల్ ఆలయ పూజారులు భార్గవ ఆచార్యులు, బుచ్చయ్య శర్మ వేద ఆశీర్వచనం చేశారు. ఈసందర్భంగా సిబ్బంది రాజేందర్‌రెడ్డి, మోహన్, భరతనకుమార్, సుధీర్‌రెడ్డి, మల్లేశ్ తదితరులు ఈవోకు అభినందనలు తెలియచేశారు.



# ధరణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా**

*బచ్చన్నపేట, అక్టోబరు 9 (ప్రభాతవార్త) :*

ధరణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ రిజ్వాన్‌భాషా బచ్చన్నపేట మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలిస్తూ కార్యాలయాన్ని ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం కోర్టు పరిధిలోని వివిధ కేసులను, ధరణి స్లాట్ బుకింగ్‌ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కోర్టు కేసులను పరిశీలిస్తూ లోకాయుక్తా భూ సంబంధిత కేసుల వివరాలను, భూ సర్వేలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై కలెక్టర్ ఒక్కో కేసును క్షుణ్ణంగా పరిశీలిస్తూ పలుసూచనలు సలహాలు ఇస్తు త్వరితగతిన ముగించాలన్నారు. ధరణిస్లాట్ లను పెండింగ్‌లో ఉండకుండా వేగవంతంగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కొమురయ్య, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, ఉప తహసీల్దార్ ఫణికిషోర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## నిజాయితీని చాటుకున్న ఆటోడ్రైవర్ వెంకటేశ్వర్లు

*జనగామ టౌన్, అక్టోబరు 9 (ప్రభాతవార్త) :*



ఆటోలో మరిచిపోయిన బంగారు, నగదుతో ఉన్న బ్యాగును పోలీసులకు అందజేసిన ఆటోడ్రైవర్ మార్గం వెంకటేశ్వర్లు తన నిజాయితీని చాటుకున్నారు. మంగళవారం రాత్రి 7గంటల సమయంలో హైదరాబాద్ నుంచి వచ్చిన మహిళ కరకంచి మాధవి తన తల్లిగారి గ్రామమైన పసరమడ్లకు వెళ్లడానికి జనగామ బస్టాండ్ ఇన్ గేట్ ఆటో అడ్డావద్ద టీఎస్ 27 టి 7683నంబరుగల ఆటోను బుక్‌చేసుకుని పసరమడ్లకు వెళ్లగా ఆటోడ్రైవర్ మార్గం వెంకటేశ్వర్లు తన ఆటోలో మరిచిపోయినటువంటి బ్యాగులు పోలీసులకు అందజేశారు. పోలీసుల ద్వారా బాధిత మహిళకు బ్యాగులో ఉన్న మూడు తులాల బంగారం, 20వేల నగదు, విలువైన బట్టలు అందించారు. ఈసందర్భంగా నిజాయితీతో బ్యాగును తిరిగి అప్పగించిన ఆటోడ్రైవర్‌ను జనగామ సీఐ దామోదర్‌రెడ్డి అభినందించారు. అలాగే ఆటోడ్రైవర్ అందరూ కూడా ఇలా నిజాయితీతోఉంటూ అందరికి సహకరించాలని తెలిపారు.

## వైభవంగా చండీహోమం

*జనగామ టౌన్, అక్టోబరు 9 (ప్రభాతవార్త) :*



జనగామ పట్టణంలోని శ్రీ నగరేశ్వర వాసవి కన్యకాపరమేశ్వరి సీతారామచంద్రస్వామి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం చండీహోమం వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో గుప్త ట్రస్టు సభ్యులు బిజ్జాల నవీన్, జైన రమేష్, పుల్లూరు శ్రీనివాస్, రామిని శివుడు, గోపిశెట్టి శ్రీనివాస్, అరుగుల శ్రీనివాస్, ఎర్రం హనుమంతరావు, శివరామకృష్ణ, కందుకూరి శ్రీనివాస్, ఎర్రం ప్రసాద్, పెద్ది సత్తు, మారం ప్రవీణ్ దేవాలయ పూజారులు నరసింహప్రసాద్, రాఘవశర్మ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవీ శరన్నవరాత్రుల్లో కుంకుమ పూజ

*తరిగొప్పుల, అక్టోబరు 9 (ప్రభాతవార్త) :*



స్థానిక శ్రీ చెన్నకేశవ ఆలయంలోదుర్గామాత ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఏడవరోజు అమ్మవారు మహాసరస్వతీ దేవీ రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకుడు చెప్పల సతీష్ శర్మ ఆధ్వర్యంలో అధికసంఖ్యలో మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. మహిళలు, కమిటీసభ్యులు శ్రీకాంత్, శ్రావణ్, రంజిత్‌రెడ్డి, రాకేష్, రంజిత్, వినేష్, అరుణ్‌రెడ్డి, పవన్, వేణు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్ఐ

*బచ్చన్నపేట, అక్టోబరు 9 (ప్రభాతవార్త) :*



బచ్చన్నపేట సద్దుల బతుకమ్మ నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో మల్లికార్జున్‌తో కలిసి ఎస్ఐ హమీద్ బుధవారం బచ్చన్నపేట పట్టణ కేంద్రంలోని సద్దుల బతుకమ్మ నిమజ్జనం చేసే చెరువు స్థలాన్ని అధికారులతో పరిశీలించారు. ముఖ్యంగా పిల్లలను చెరువులవద్దకు అనుమతించవద్దని నిమజ్జనం ప్రదేశంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి సూచించారు. పంచాయతీ సిబ్బంది కానిస్టేబుల్స్ జమాల్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ అనివార్యం.. యోగాభ్యాసం..

**-యోగా గురూజీ నారాయణస్వామి**

*బచ్చన్నపేట, అక్టోబరు 9 (ప్రభాతవార్త) :*



ఆరోగ్యాన్ని కోరుకునే స్త్రీ పురుషులందరూ యోగాభ్యాసం అనివార్యంగా అభ్యసించాలని యోగా గురూజీ నారాయణస్వామి అన్నారు. బచ్చన్నపేట మండలం కొడ్వటూరు దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణ శిబిరంలో వారం రోజులపాటు ఆయన శిక్షణ ఇచ్చారు. బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ యోగాభ్యాసంపట్ల ఆసక్తిచూపాలని కోరారు. యోగాభ్యాసం చేయడం వల్ల లభించే లాభాలతోపాటు ఆరోగ్యంగా ఉండగలమనే దానికి అనేక విషయాలను ఆయన వివరించారు. యోగాభ్యాసం చేయడం వల్ల విద్యార్థులకు చదువులపట్ల ఏకాగ్రత జ్ఞాపకశక్తిన పెరుగుదల తదితర ఉపయోగాలు ఉంటాయని ఆయన అన్నారు. ప్రతీ ఒక్కరూ సూర్య నమస్కారం చేయడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. యాదాద్రి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో మహర్షి పతంజలి సనాతనయోగా వేదాంత ప్రచార సమితి స్థాపించి ప్రజలు కోరినచోట యోగా కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవచేస్తున్నట్లు ఆయన తెలిపారు. అవసరార్థులు తమ ఆశ్రమానికి ఎల్లవేళలా ఆహ్వానితులేనని ఆయన తెలిపారు. వారం రోజులపాటు జరిగిన ఈ శిబిరంలో పాల్గొని లబ్ధిపొందిన యువకులు ఆరోగ్యంగా ఉండి ఐశ్వర్యవంతులు కావాలని ఆయన ఆకాంక్షించారు.

## ఎల్బీస్టేడియంకు తరలిన డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు

*జనగామ టౌన్, అక్టోబరు 9 (ప్రభాతవార్త) :*

డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు నియామకపత్రాలు అందుకునేందుకు గాను హైదరాబాద్‌కు తరలివెళ్లినట్లు డీఈవో కె.రాము తెలిపారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎస్సీ-2024లో ఎంపికైన అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తున్న నేపథ్యంలో జనగామ జిల్లాకు సంబంధించి డీఎస్సీలో ఎంపికైన 199మంది అభ్యర్థులు నియామక పత్రాలను స్వీకరించేందుకు గాను హైదరాబాద్ వెళ్లేందుకు ఆర్‌టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. అభ్యర్థులు తరలివెళ్లే బస్సులను బుధవారం జనగామ కలెక్టరేట్ వద్ద జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము జెండా ఊపి ఎంపికైన అభ్యర్థులను ఎల్‌బీ స్టేడియంకు తరలించారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, ఇతర విద్యాశాఖ అధికారులు శ్రీధర్, శ్రీనివాస్, గౌసియాబేగం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐ హమీద్‌ను కలిసిన కావ్యశ్రీ రెడ్డి

*బచ్చన్నపేట, అక్టోబరు 9 (ప్రభాతవార్త) :*



బచ్చన్నపేట మండలం పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ హమీద్‌ను కాంగ్రెస్‌పార్టీ మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యానాథ్, ఆముదాల మల్లారెడ్డి, పిన్నింటి బాపురెడ్డి, దిడిగె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గామాత మండపం వద్ద మహా అన్నప్రసాద వితరణ

*దేవరుప్పుల, అక్టోబరు 9 (ప్రభాతవార్త) :*



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామంలో శ్రీదుర్గా మాత మండపం వద్ద ఏడవ రోజు మూలానక్షత్రం శ్రీ మహా సరస్వతి మాత అలంకరన సందర్భంగా మాన్యపు భిక్షపతి-చందన, గుర్రం శిరీష-రమేష్ దంపతులు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్వాహకులు దుబ్బ లక్ష్మీప్రసన్న-రాజశేఖర్ గౌడ్, పెద్దగాని రాజు, చంద్రగిరి సంపత్, ఆకవరం రాజు, కారుపోతుల అశోక్, మిందెగుజ్జుల భాస్కర్, నాయకపు శ్రీను, గంగాపురం రమేష్, అరవింద్‌గౌడ్, దుర్గా పాల్గొన్నారు.

# జర్నలిజం కత్తిమీద సాము లాంటిది

**-జర్నలిస్టులు విలువలతో పనిచేయాలి**

**-నికార్సయిన జర్నలిజం మీ విలువ పెంచుతుంది**

**-వర్కింగ్ జర్నలిస్ట్ అడ్‌హక్ కమిటీ చైర్మన్ కాసర్ల నరసింహారెడ్డి**

*నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

జర్నలిజం కత్తి మీద సాము లాంటిదని, విలువలతో కూడిన జర్నలిజం అవసరమని నర్సంపేట డివిజన్ ఆరుమండలాల విలేకరులంతా కలిసి ఏకగ్రీవంగా ఆడ్‌హక్ కమిటీ చైర్మన్ ఎన్నుకున్న కాసర్ల నరసింహారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన ఆరు మండలాల విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులకు



విలువలు ముఖ్యమని విలువలతో కూడిన జర్నలిజాన్ని నేటి సమాజం కోరుకుంటుందని, నిజాయితీగా నిష్పక్షపాతంగా జర్నలిస్టులు తన పాత్రను నిర్వర్తించాలన్నారు. జర్నలిస్టులకు నైతిక విలువలతో పాటు సమాజంపై అవగాహన ఉండాలని, మంచి కథనాలు రాసినప్పుడే జర్నలిస్టుగా గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ మధ్య కాలంలో కొంత మంది జర్నలిస్టులు స్వలాభం కోసం తమ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ, మిగతా వారిని చులకనగా చూస్తున్నారని, అది మంచి పద్ధతి కాదని అన్నారు. ప్రతి ఒక్క విలేకరి ఆ సంస్థ నిబంధనల మేరకు నడుచుకోవాల్సి ఉంటుందని ఇక్కడ మాత్రం జర్నలిస్టులంతా ఒకే కుటుంబంలాగా ఉండాలన్నారు. మన మధ్య బేధాభిప్రాయాలు ఉంటే మనమే మాట్లాడు కొని పరిష్కరించుకోవాలని రాభోవు జర్నలిస్టులకు ఆదర్శంగా ఉండాలన్నారు. సమాజంలోని అసమానతలను వెలికి తీయడమే కాకుండా సమాజ శ్రేయస్సు కోసం పాడుపడాలని అన్నారు. ఈ సమావేశంలో నర్సంపేట వివిధ పత్రికలు ఆర్సీలు మేదరబోయిన శ్రీనివాస్, కుంటమల్ల అరవింద్, మురళీధర్, రంజాన్, అశోక్‌రావు, వెంకట్‌నారాయణ, శ్రీనివాస్, జేల్లా నరేష్, రేష్, సమంత్, వీరభద్రం, కార్తిక్, శ్రీకాంత్, బేతం అఖిల్, సుమన్, సుధాకర్, రమేషన, మహేష్, వివిధ మండలాల రిపోర్టర్లు పాల్గొన్నారు.

## డీఎస్సి నియమకాల అవకతవకలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**తనకు న్యాయం చేయాలని**

**ముత్యాల రాజేందర్ ప్రభుత్వానికి వేడుకోలు**

*నల్లబెల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యాయుల భర్తీ నిమిత్తం ఇటీవల డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టింది. ఇందులో అర్హత ఉండి తనకున్న ర్యాంకు కంటే తక్కువ ర్యాంకు ఉన్న వ్యక్తులకు నియామక పత్రాన్ని ఇచ్చి తనకు అన్యాయం జరిగిందని పేర్కొంటూ మండల కేంద్రానికి చెందిన బాధితుడు ముత్యాల రాజేందర్ డీఎస్సీ నియామక అవకతవకలపై వరంగల్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ నియామకాల్లో అన్ని జిల్లాల్లో ప్రభుత్వం సూచించిన శాఖ సూచించిన పద్దతిలో నియమకాలు జరుగతా దానికి విరుద్ధగా వరంగల్ జిల్లాలో డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకాలు కౌన్సిలింగన ద్వారా జరిగాయని ఆయన వాపోయారు. అన్ని అర్హతలు ఉండి చేతికి అందిన ఉద్యోగాన్ని సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో తనకు రాకుండా తనకంటే తక్కువ ర్యాంకు ఉన్న వ్యక్తులకు ఉద్యోగ నియామక పత్రాన్ని అందించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన సూటి ప్రశ్న వేశారు. 1:2 పద్దతిలో నియామకాలు ఉన్నప్పటికి సంబంధిత శాఖ ఉన్నతాధికారుల, సూచనకు పద్దతులకు విరుద్దంగా డీఎస్సీ నియామకాలు చేపట్టడం బాదాకరమని తనకంటే తక్కువ ర్యాంకు వచ్చిన వ్యక్తులకు నియామక పత్రాన్ని ఇచ్చి అర్హత ఉండి అన్ని అనుకూలంగా ఉన్నప్పటికి నియమక పత్రాన్ని తనకు అందించక పోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన పేర్కొన్నారు. తాను ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాలని కష్టపడి ఇష్టంగా చదువుకొని అన్ని అర్హతలు సాధించిన తనకు ఈ డీఎస్సి నియమకాల్లో అవక తకవలు జరగడంతో తనకు వచ్చే ప్రభుత్వ కొలువు అందని ద్రాక్ష పండులా మారిందని దీనికి సంబందించిన ఉన్నతాధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో పాటు తనకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చూడాలని అదేవిధంగా తనకు దక్కాల్సిన ఉపాధ్యాయ ఉద్యోగం దక్కే విధంగా చూడాలని ఆయన జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

## నేటి నుండి మార్కెట్‌కు సెలవులు

*నెక్కొండ, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

నేటి నుండి ఆదివారం వరకు(10-10-24 నుండి 13-10-24) మార్కెట్‌కు బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా సెలవులు ఉన్నట్లు తిరిగి 14-10-2024 సోమవారం మార్కెట్ పు:నప్రారంభించడం జరుగుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి ఒక ప్రకటణ ద్వారా తెలిపారు. రైతు సోదరులు, వ్యాపారస్తులు, గుమస్తాలు, దడువాయి, హమాలీ కార్మికులు దీనిని గమణించాలని వారు పేర్కొన్నారు.

## మద్యాన్ని, మత్తు పదార్థాలు డ్రగ్స్‌ను నిర్మూలించాలి

*నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త*



మధ్యాన్ని, మత్తు పదార్థాలను నిర్మూలించి దేశానికి వెన్నుముక అయినటు వంటి యువతను కాపాడాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ పిలుపునిచ్చారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా నర్సంపేట పట్టణంలోని కారల్‌మార్క్‌నగర్‌లో మహిళలు జరుపుకుంటున్న బతుకమ్మ ఉత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ అభివృద్ధికి వెన్నుముకైనా యువత పాలకుల నిర్లక్ష్యంతో నిరుద్యోగ సమస్య పెను సవాలుగా మారి కుల మతాల మూఢ విశ్వాసాలు, మత్తు పదార్థాలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల, విష సంస్కకృతిలో యువత తమ భవిష్యత్‌ను అందకారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య రహిత, మత్తు పదర్థ రహజత దేశం, రాష్ట్రాలుగా చేస్తామన ప్రగల్భాలు పలుకుతూనే, వాటిని నిర్మూలించి యువతను కాపాడడంతో విఫలం చెందుతున్నారని, మరో వైపు అరచేతిలో సెల్‌ఫోన్‌లో అస్లీలాన్ని చూస్తు యువత పెడదోవ పడున్నారని మహిళలపై దాడులు, అత్యాచార ఘటనలను పెరిగిపోవడానికి ప్రధాన కారణం అశ్వీల వీడీయోలు విచ్చలవిడిగా ప్రసారం చేయడం వల్లనే అని మధ్యం వల్ల మహిళల తాలిబొట్లు తెగి ఒంటి మహిళలుగా మిగులుతున్నారని, మహిళలే కుటుంబ భారాన్ని మోయాల్సిన పరిస్థితి అని, ఎంతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాల్సిన బతుకమ్మ పండుగను పెరిగిన ధరల కారనంగా జరుపుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీడబ్ల్యూ నాయకులు జిల్లా చొప్పరి పద్మ, బోళ్ల హరిత, జన్ను జమున, మైదం పద్మ, గణిపాక బిందు, మాలమ్మ, లక్ష్మి, గీత, నర్సమ్మ, సాంబ, భవాని, రమ్య, సరస్వతి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆట స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

*నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త*



పట్టణంలోని సద్దుల బతుకమ్మ ఆట స్థలాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్ కౌన్సిలర్లు, అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ మహిళలకు ఎలాంటి అవంతరాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని పలు సూచనలు చేశారు. మహిళలకు, ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు, లైటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## బాదిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

*చెన్నారావుపేట,అక్టోబర్ 9, ప్రభాతవార్త*



మండలంలోని పలువురు బాధిత కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. కోనాపురం గ్రామంలో ఉప్పుల సాయిలు ఇటీవలే మృతిచెందారు. అలాగే జోజిపేట నారాయణతండా గ్రామంలో కొండవీటి శౌరయ్య మృతిచెందగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా జల్లి గ్రామవాసి వర్దెల్లి అనిల్‌గౌడ్- గ్రీష్మ వివాహ వేడుకల్లో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి, మాజీ ఎంపిపిలు పత్తినాయక్, జక్క అశోక్, నాయకులు బాల్నె వెంకన్న, కుండె మల్లయ్య, నూనె కుమారస్వామి, కంది కృష్ణచైతన్యరెడ్డి, కొండవీటి ప్రదీప్ కుమార్, నర్సింగరావు, సాంబయ్య, రమేష్ మురళి పాల్గొన్నారు.

## గ్రీన్ రిసార్ట్‌లో బతుకమ్మ వేడుకలు

*నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త*



దసరా ఉత్సవాలను పురస్కరించుకొని గ్రీన్ రిసార్ట్‌లో డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఎక్కడ లేని విధంగా దేవుడిని పూజించడానికి ఉపయోగించే పూలను పూజించే సంస్కృతి తెలంగాణలో ఉండటం గర్వకారణం అని తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలను గౌరవించుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఎన్‌ఆర్‌ఐ సెల్ అధ్యక్షుడు శానబోయిన రాజ్‌కుమార్, సిఐటియు జిల్లా నాయకులు అనంతిరి రవి, ప్రముఖ జర్నలిస్టులు కుండె సురేష్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

*దుగ్గొండి, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

ప్లాస్టిక్‌ను నివారించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని యూత్ ఫర్ స్వచ్ భారత్ వ్యవస్థాపకుడు దుగ్గొండి అధ్యక్షుడు శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని బందంపల్లి గ్రామంలో గురువారం దేవీనవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండపం వద్ద యువకులకు, మహిళలకు సంచులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ప్లాస్టిక్‌ను తరిమివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగబోయిన తిరుపతి, రవి, కృష్ణ, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# అన్నం పెట్టిన నాకే సున్నం పెడుతుట్టారు

**కోవిడ్ సమయంలో ఆదుకున్న నన్ను పట్టించుకోవటం లేదు**

**క్యాంటీన్ ఖాళీ చేయాలని వేదిస్తున్నారు**

**నిరసన తెలిపిన కప్పల రాజేష్**

*భూపాలపల్లి, అక్టోబర్09, ప్రభాతవార్త*

కోవిడ్ సమయంలో రోగులకు భోజన సౌకర్యం కల్పించిన నాకు కలెక్టర్, ఆసుపత్రి సూపరెండెంట్, మున్సిపల్ కమీషనర్ క్యాంటీన్‌ను ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారని నిర్వాహకులు కప్పల రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల తీరుపట్ల నిరసన వ్యక్తం చేస్తూ బుధవారం ప్లే కార్డులతో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా కప్పల రాజేష్ మాట్లాడుతూ కరోనా మొదటి సమయంలో జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రిలో పేషంట్లకు భోజనం అందించుటకు ఎవరూ ముందుకు రాని సమయంలో అప్పటి జిల్లా



కలెక్టర్ అబ్దుల్ అజీం, అదనపు కలెక్టర్ రాజవిక్రమార్కరెడ్డి, ఆర్డీవో గణేష్, తహసీల్దార్ అశోక్‌లు తనకు కబురు పెట్టగా 2019లో డైట్ కాంట్రాక్ట్ తనకే ఇప్పిస్తామని హామీ ఇవ్వటం జరిగిందన్నారు. దీంతో ప్రాణాలను సైతం పణంగా పెట్టి కరోనా మొదటి సమయంలో రోజుకు 400 మందికి 9 మాసాల పాటు, సెకండ్ వేవ్ సమయంలో నాలుగు మాసాల పాటు 250 మందికి అల్పాహారం, భోజనం, స్నాక్స్ అందించటం జరిగిందన్నారు. ఆ సమయంలో కుటుంబ సభ్యులకు సోకినా, కాలనీ వాసులు కాలనీకి రాకుండా అడ్డుకున్నా రోగులకు క్రమం తప్పకుండా సేవలను అందించామన్నారు. బిల్లులు రాకున్నా 10 లక్షల అప్పు తీసుకువచ్చి భోజనం తయారు చేసి సేవలను చేయటం జరిగిందని వెల్లడించారు. బిల్లులు రాక పోవటంతో తన తండ్రి లింగయ్యతో కలసి వంద పడకల ఆసుపత్రి ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టగా అప్పటి కలెక్టర్ భవేశ్‌మిశ్రా పెండింగ్ బిల్లు 10 లక్షలను ఇప్పించటం జరిగిందన్నారు. అంతే కాకుండా ఆసుపత్రి ఆవరణలో గల క్యాంటీన్ నిర్వహించుటకు అవకాశం కల్పించారని తెలిపారు. క్యాంటీన్ నిర్వహణ కోసం 15 లక్షలు ఖర్చు చేసి సామానులను కొనుగోలు చేయగా ప్రస్తుతం క్యాంటీన్‌ను ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేయటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి క్యాంటీన్‌ను తనకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కప్పల రాజేష్ కోరారు. లేని పక్షంలో తన కుటుంబం రోడ్డున పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## చరిత్ర పుటల్లో శాశ్వత విజేత చేగువేరా

*భూపాలపల్లి, అక్టోబర్09, ప్రభాతవార్త*



చరిత్ర పుటల్లో శాశ్వత విజేతగా చేగువేరా నిలుస్తారని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పట్టణ కార్యదర్శి చంద్రగిరి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శీలపాక నరేష్‌తో కలసి మాట్లాడుతూ సామ్యవాద ప్రయోజనాల కోసం పోరాడుతూ మాతృమూర్తి దాస్య శృంఖలాల మధ్య నలిగి పోతున్న పీడిత ప్రజలకు ఒక ధ్రువతార చేగువేరా అని అన్నారు.

## సింగరేణి ఇచ్చే విందులను వ్యతిరేకిస్తున్నాం

*భూపాలపల్లి, అక్టోబర్09, ప్రభాతవార్త*

సింగరేణి వ్యాప్తంగా సింగరేణి నిధులతో కార్మికులకు ఇవ్వాలనుకున్న విందులను వ్యతిరేకిస్తున్నట్లు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య వెల్లడించారు. బుధవారం పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా కార్మికుల కుటుంబాలకు స్థానిక నాయకుల ద్వారా సింగరేణి యాజమాన్యం విందులను ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నందున ఈ విషయంలో సీఐటియు పూర్తిగా వ్యతిరేకిస్తుందని అన్నారు. సింగరేణి చేపట్టిన ఈ చర్య వలన సింగరేణి ఆదాయంకు గండిపడుతుందని, సింగరేణికి రావల్సిన ఇతర సంస్థల బకాయిల విషయంలో ఎందుకు శ్రద్ధ కనబరచటం లేదని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ప్రసాద్, శ్రీనివాస్, తోట రమేష్, ఏసుబాబు, లక్ష్మణ్, నిరంజన్, భద్రయ్య, రాముడు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి రాజుగౌడ్ బహిష్కరణ

*నల్లబెల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మేడిపల్లి రాజుగౌడ్‌ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పాల్గొంటూ అదేవిధంగా కార్యకర్తలను తప్పుదోవ పట్టించే విధంగా రాజుగౌడ్ వ్యవహరించడంతో ఆయనను క్రమశిక్షణ చర్యల క్రింద పార్టీ నుండి బహిష్కరించినట్లు తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వ్యక్తులను అదేవిధంగా వ్యక్తిగత నిర్ణయాలు తీసుకునే కార్యకర్తలతో పార్టీకి నష్టం కలిగే ప్రమాదం ఉందని ఇలాంటి వాటికి తావు లేకుండా పార్టీ వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఎంతటి వారిపై అయినా చర్యలు తీసుకోవడంతో పాటు పార్టీ నుండి బహిష్కరించడం తప్పదన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి తదితరులు ఉన్నారు.

## అద్దె వాహనదారుల వ్యవహారంపై విజిలెన్స్ విచారణ

**గత నాలుగు రోజులుగా సాగుతున్న విచారణ..?**

*భూపాలపల్లి, అక్టోబర్09, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలో అద్దె వాహనాల టెండర్ దక్కించుకున్న వారి నుండి దళారులు దందాను సాగిస్తున్న వైనంపై వార్త జాతీయ దిన పత్రికలో వచ్చిన వరుస కథనాలకు స్పందించిన సింగరేణి విజిలెన్స్ విభాగంకు చెందిన అధికారులు గత నాలుగు రోజులుగా విచారణ చేపట్టినట్లు విశ్వసనీయంగా తెలిసింది. సింగరేణిలో దళారుల దందా, జీఎం కార్యాలయం కేంద్రంగా దళారుల దందా అనే శీర్షికన రెండు రోజులు వార్త కథనం వెలువడింది. ఈ విషయంలో ఆదివారం న ఉండి బుధవారం వరకు సింగరేణి విజిలెన్స్‌కు చెందిన అధికారులు భూపాలపల్లి కోల్‌బెల్ట్ ప్రాంతంలో విచారణ చేపట్టారు. అద్దె వాహనాల టెండర్లు దక్కించుకున్న భూనిర్వాసితుల నుండి దళారులు రూ. 30 వేల చొప్పున వసూలు చేసినట్లు వచ్చిన ఆరోపణల నేపద్యంలో విజిలెన్స్‌కు చెందిన అధికారులు ఆదివారం స్వయంగా విచారణ కొనసాగించినట్లు సమాచారం. టెండర్‌దారులైన నిర్వాసితులను నేరుగా కలసి దళారులకు ఇచ్చిన డబ్బుల విషయంలో ఆరా తీసినట్లు తెలిసింది. ఈ క్రమంలో కొంత మంది నిర్వాసితులు తమ ఫోన్ పే నుండి డబ్బులను దళారులకు పంపినట్లు వెల్లడించగా, మరి కొంత మంది నేరుగా డబ్బులను అందజేసినట్లు చెప్పినట్లు తెలిసింది. విజిలెన్స్‌కు చెందిన అధికారులు స్వయంగా నిర్వాసితుల ఇండ్ల వద్దకు పోయి విచారణ జరిపినట్లు సమాచారం. ఈ విషయంలో సింగరేణి ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించి విచారణ జరపాలని విజిలెన్స్‌ను ఆదేశించినట్లు తెలిసింది. దళారులు వసూలు చేసిన సొమ్ము ఎవరికి ఇచ్చారు అనే విషయంలో విజిలెన్స్ అధికారులు విచారణ సాగించినట్లు తెలిసింది.

## ట్రస్ట్ ద్వారా చీరల పంపిణీ

*మల్హర్‌రావ్, అక్టోబర్ 9, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో బూడిద దుర్గా వెంకట్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో దసరా పండు గను పురస్కరించుకొని పేద మహిళలకు బుధవారం చీరలు పంపిణీ నిర్వహించడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు సేవ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందారపు వంశీకృష్ణ, ప్రమోదు కుమార్ పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఎంఎల్ఏ కుటుంబం

*భూపాలపల్లి, అక్టోబర్09, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు కుటుంబ సభ్యులతో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, ఎండోమెంట్ అధికారులు ఎంఎల్ఏ కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆద్వర్యంలో నిరసన ర్యాలీ

*భూపాలపల్లి, అక్టోబర్09, ప్రభాతవార్త*

ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆద్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన దీక్ష చేపట్టారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి మాదిగ ఆద్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేపట్టాల్సి ఉండగా మాలలకు మేలు చేసే విధంగా పలు నోటిఫికేషన్‌లను విడుదల చేయటం పట్ల తీవ్రంగా ఖండించారు. మాదిగలకు మోసం చేసే కుట్రలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమంను చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపల్ అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలి


-జిల్లా కలెక్టర్

అద్వైత్‌కుమార్‌సింగ్



మహబూబాబాద్,అక్టోబర్9,(ప్రభాతవార్త): మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలో జరుగుతున్న అంతర్గత అభివృద్ధి పనులు, సెంట్రింగ్ సిస్టం, డివైడర్స్, మున్సిపల్ కార్యాలయ భవనాలు తదితర పనులను సత్వరమే పూర్తిచేయాలన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీంలో ధరఖాస్తు చేసుకున్న ధరఖాస్తు దారులను మున్సిపల్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, రెవెన్యూ, ప్రత్యేక బృందాలు కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. ఇంటి పన్ను, ట్రేడ్ లైసెన్స్, వాణిజ్యపు పన్ను, తదితర మార్గాల ద్వారా వచ్చే పన్నులను వందశాతం వసూలు చేసి జిల్లా అభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు నోముల రవీందర్, శాంతికుమార్, నరేష్‌రెడ్డి, వెంకటస్వామి, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, డిఈ ఉపేందర్, డిటిపిసి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అదించాలి

-జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల



మరిపెడ,అక్టోబర్9,(ప్రభాతవార్త): రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ దేశానికి వెన్నుముక లాంటి రైతులను మోసం చేయడం సరికాదన్నారు. రైతులకు ఎం.ఆర్.పి ధరలకే మందులను విక్రయించాలన్నారు. తప్పనిసరిగా రైతులకు బిల్లులు అందజేయాలని స్టాక్ రిజిస్టర్‌లో అమ్మకం, కొనుగోలు స్టాక్ ఉండేలా చూడాలన్నారు. కాలంచెల్లిన విత్తనాలు, క్రిమిసంహారక మందులు విక్రయిస్తే అట్టి వ్యాపారస్థులపై శాఖపరమైన చర్యలు తీసుకొని లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎడి, ఎవో, డివిజన్ పరిధిలోని ఫర్టిలైజర్ అండ్ ఫస్టిసైడ్స్ దుకాణదారులు పాల్గొన్నారు.

## ప్రజలకు నమ్మకం కలిగించేలా సేవలందించాలి

-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్



మరిపెడ,అక్టోబర్9,(ప్రభాతవార్త): ప్రజలకు నమ్మకం కలిగించేలా పోలీసులు ప్రవర్తించి బాధితులకు సత్వర న్యాయం చేయాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పలు రికార్డులను క్షున్నంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ పనులు త్వరితగతిన పూర్తిచేసి ఉపయోగంలోకి తేవాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో బాధితులకు న్యాయం జరిగేలా లాండ్ ఆర్డర్‌ను ఉపయోగించాలన్నారు. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల సరిహద్దులో మరిపెడ ఉన్నందున ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాత్రి వేళల్లో తప్పనిసరిగా పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. వివాదాత్మక గ్రామాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వారి వెంట పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## కొడుకుకు తలకొరివి పెట్టిన తల్లి

బయ్యారం,అక్టోబర్9,(ప్రభాతవార్త):



మండలంలో ముదుపదుల వయసులో యువత తల్లిదండ్రులను పోషించల్సిన వారు మద్యానికి భానిసై అనేకమంది తనువు చాలిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని కాకతీయ నగర్‌లో చెన్నబోయిన మల్లయ్య(33) అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. కుమారునికి తల్లి తలకొరవి పెట్టడంతో అది చూసిన స్థానికులు కంటతడి పెట్టారు. కొడుకే తనకు తలకొరవి పెట్టాల్సింది పోయి నేను తలకొరివి పెట్టే దుస్తితి వచ్చిందని ఆ తల్లి బోరున విలపించడంతో అక్కడకు వచ్చిన వారు విలపించారు. గుడుంబాకు బానిసై నిత్యం మత్తులో ఉండడంతో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించినట్లు స్థానికులు తెలిపారు. దీంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్9,(ప్రభాతవార్త):



శ్రీవాసవి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కామదేను గోశాల రజాల్‌పేట వారి ఆధ్వర్యంలో సరస్వతిదేవి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి స్వరూపాలుగా భావించే మహిళలు పారిశుద్ద కార్మికులుగా తమ సేవలందిస్తున్న 50మంది మున్సిపల్ కార్మికులకు చీరలు, పసుపు కుంకుమ, పూలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు గగ్రెపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గోపు రాము, సోమ శ్రీనివాస్, బోనగిరి లక్ష్మినారాయణ, కామేశ్వర్‌రావు, వేణుగోపాల్, శ్రీనివాసులు, వెంకటయ్య, ప్రదీప్, వెంకటేశ్వర్లు, శ్రీను, రాము, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత పూజలు

కురవి,అక్టోబర్9,(ప్రభాతవార్త):



మండలకేంద్రంలోని క్రీడా మైదానంలో యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఏడవ రోజు మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని అమ్మవారు సరస్వతిదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా పండితులు సాంబయ్య ఆధ్వర్యంలో లక్ష్మి గణపతి రుద్రదేవి హోమాలు శాస్త్రోయుక్తంగా నిర్వహించారు. గ్రామప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ హోమాలు నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు. అదేవిధంగా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మూడురోజుల పాటు క్రీడామైదానంలో క్రికెట్ పోటీలు ఉంటాయని భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని నిర్వహకులు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ బాలికా దినోత్సవం

కురవి,అక్టోబర్9,(ప్రభాతవార్త): అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడివో వీరబాబు మాట్లాడుతూ ప్రపంచ బాలికా దినోత్సవం సందర్భంగా యుక్త వయసు బాలికలకు పోటీలు నిర్వహించి దినోత్సవం అనంతరం బహుమతులు అందజేశారు. బాలికలకు సంబందించి తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, తహశీల్దారు సునిల్‌రెడ్డి, ఎంపివో గౌసిద్దున్, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

-కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్,అక్టోబర్9,(ప్రభాతవార్త): తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని బుదవారం కలెక్టరేట్‌లో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు. అనంతరం ఉత్తమ బతుకమ్మ ప్రతిమలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి డిఆర్‌డివో శాఖ, రెండవ బహుమతి వైద్యఆరోగ్యశాఖ, మూడవ బహుమతి మెప్మా పిడి బి.విజయ, నాలుగో బహుమతి స్త్రీ సంక్షేమశాఖ, ఐదవ బహుమతి తెలంగాణ సంస్కృతిక సారథి, సమాచార శాఖ, రెవెన్యూ శాఖలకు బహుమతులను ప్రధానం చేశారు. అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సవ్‌టోప్పో, డేవిడ్, డిపిఆర్‌వో రాజేంద్రప్రసాద్, ఆయా శాఖల మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యుత్ సబ్‌స్టేషన్‌కై స్థల పరిశీలన

బయ్యారం,అక్టోబర్9,(ప్రభాతవార్త):



మండలంలోని రామచంద్రాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం గతంలో అధికారులు స్థల పరిశీలన చేశారు. సబ్‌స్టేషన్ నిర్మాణం కొరకు అట్టి స్థలం అనువుగా లేదని విద్యుత్ అధికారి ఎస్.ఈ రెవెన్యూ అధికారులకు తెలిపారు. దీంతో బుధవారం రెవెన్యూ అధనపు కలెక్టర్ డేవిడ్ రామచంద్రాపురం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 60/1లో 33/11 కెవి సబ్‌స్టేషన్ కోసం స్థల పరిశీలన చేసినట్లు తహశీల్దారు విజయ తెలిపారు. సొసైటి ఛైర్మన్ మధుకర్‌రెడ్డి, సర్వేయర్ శివయ్య, ఎఈ సుమన్, గణేష్, మంగిలాల్, కృష్ణ పాల్గొన్నారు.

# చీరలు పంపిణీ అభినందనీయం : బ్లాక్ కాంగ్రెస్

### వరధ బాధిత గ్రామంలో మహిళలకు చీరెల పంపిణీ

నెల్లికుదురు,అక్టోబర్ 9,ప్రభాతవార్త

మహిళలకు ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగను పురస్కరించుకుని వరద ముంపుకు గురైన రావిరాల గ్రామ మహిళలకు ఉచితంగా చీరెల పంపిణీ చేయడం అభినందనీయమని బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రావిరాల గ్రామంలో 220మంది మహిళలకు మండలంలోని మధనతుర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వలబోజు వెంకటేశ్వర్లు, రాజసులోచనలు గొప్ప మనస్సుతో అందచేసిన ఖరీదైన చీరెలను అందచేయగా, బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి చేతుల మీదుగా పలువురు నాయకులతో కలిసి అందచేశారు. ఈ సందర్బంగా పలువురు మహిళలు మాట్లాడుతూ... ఈ రోజు పంపిణీ చేసిన చీరెలు ఖరీదైనవని, సద్దుల బతుతకమ్మ పండుగను పూట మహిళలు కట్టుకొవడానికి అనువుగా వివిద డిజైన్లతో కూడి ఉన్నాయని, మాకు చీరెలు అందచేయడం పట్ల దంపతులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, నాయకులు పట్నశెట్టి నాగరాజు, దేశబోయిన ముత్యాలు, జిలుకర యాలాద్రీ, పిట్టల మురళి, మట్ట వెంకట్‌రెడ్డి, తోట యాకయ్య, మౌలాన, బండపల్లి కృష్ణ, ఇసంపల్లి వెంకటేష్, కత్తుల క్రిష్ణ, నిదానంపల్లి ప్రవీణ్, రాము, రత్నపురం యాకయ్య, పెరుమాండ్ల జగన్, పయ్యావుల బిక్షం, జనార్దన్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## చెట్లకొమ్మల తొలగింపు విద్యుత్ సరఫరా

నెల్లికుదురు,అక్టోబర్ 9,ప్రభాతవార్త



మండలంలోని రామన్నగూడెం గ్రామం నుండి కాచికల్ పొయ్యే రొడ్డు పక్కగా ఉన్న దుర్గమ్మ గుడికి విద్యుత్ సరఫరా అవుతున్న విద్యుత్‌లైన్‌పై చెట్ల కొమ్మలు తెగిపడటంతో విద్యుత్‌ను నిలిపివేశారు. కానీ బుధవారం గ్రామానికి చెందిన యువజన సంఘం సభ్యులు, సూర సందీప్, విద్యుత్ లైన్‌మెన్ చలమయ్య, ఎస్ఎల్ఐ పెద్దాపురంలతో కలిసి హుటాహుటినా చెట్ల కొమ్మలను తొలగించి దుర్గమ్మగుడికి విద్యుత్‌ను సరఫరా చేయడంతో దేవాలయం ప్రాంగణంలో చీకటి తొలగి విద్యుత్ కాంతులు నెలకొన్నాయి.

## సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యం

నర్సింహులపేట,అక్టోబర్ 9,ప్రభాతవార్త



ఉపాద్యాయుల సమస్యల పరిష్కారమే పిఅర్‌టియు లక్ష్యమని అసంఘం మండల అద్యక్షులు ఎర్ర పూర్ణచందర్ అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.... ఈ నెల 7,8 తేదిల్లో పిఅర్‌టియు టిఎస్ 35వ రాష్ట్ర కౌన్సిల్ ఎన్నికల్లో మండలం నుండి ఏడుగురు ఉపాద్యాయులకు రాష్ట్ర కార్యవర్గంలో మండలానికి చెందిన కె శ్రీనివాస్‌రెడ్డి, చంద్రమౌళి, శ్యాం సుందర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, నర్సి రెడ్డిలకు రాష్ట్ర అసోసియేట్ కమిటీలో చోటు దక్కినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండం సంజీవ, వెంకట్‌రెడ్డి, వీరెందర్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనుచిత వ్యాక్యలు చేయడం సరికాదు

గార్ల, అక్టోబర్9 ప్రభాతవార్త:



ఇతర మతస్తుల ఆరాద్య దైవాలపై అనుచిత వ్యాక్యలు చేయడం సరికాదని గార్ల జమామసీదు కమిటి అన్నారు. అనుచిత వ్యాక్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతు మసీదు కమిటి సభ్యుల ఆద్వర్యంలో బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా మసీదు కమిటి సభ్యులు మాట్లాడుతు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ముస్లీంల ఆరాధ్య దైవమ్మైన మహ్మాద్ సల్లల్లాహు సల్లంపై నరసింహ సరస్వతి స్వామిజీ ముస్లీంల మనోభావాలను కించపరిచే విధంగా అనుచిత వ్యాక్యలు చేయడంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గార్ల జమామసీదు కమిటి అద్యక్షులు మహ్మాద్ షఫియుద్దిన్, ప్రధాన కార్యదర్శి షేక్ బుడాన్, సభ్యులు మహ్మాద్అక్తర్, షేక్ యాకూబ్‌జాని, మమ్మద్ హైమద్, మహ్మాద్ ఖదీర్, షేక్ యాకూబ్‌పాష, షేక్ అబ్దుల్, షమీ, షేకన మదార్, షేక్ మౌలానా, యాసిన్, తదితరులున్నారు.

## మాస్క్‌తో కోతులు బేజారు

చిన్నగూడూరు,అక్టోబర్9,ప్రభాతవార్త



మండలంలోని ఉగ్గంపలి గ్రామంలో కోతుల బెడదతో పంటపొలాలను కాపాడుకోలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఏం చేయాలో పాలుపోక వినూత్న రీతిలో ఆలోచించారు. కోతులు భయపడే కొండెంగ మాస్క్‌ను ధరించడంతో కోతులు పరుగందుకున్నాయి. కోతులు పంటపొలాలను ద్వంసం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్నున్న నేపథ్యంలో వినూత్నమైన ఆకారం కలిగిన మాస్క్‌ను ధరించి కోతల బెడద నుండి రైతులు తమ పంటలను కాపాడుకుంటున్నారు. ఈ ఆకారం చూపర్లను ఆకర్షించింది.

## వరిపంటకు సిఫారస్ లేని బయోమందులు వాడరాదు

గార్ల, అక్టోబర్9 ప్రభాతవార్త:



సింథటిక్ పైరిద్రాయిడ్, సిఫారస్ చేయని మందులు వరిపంటలకు వాడరాదని, దీని వలన దోమ ఉద్పృతి అధికమయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయని వ్యవసాయ అధికారుల సలహా, సూచనల మేరకు మందులు పిచకారి చేయాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధి మద్దివంచ గ్రామంలోని వరిపంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి తెగుళ్ళ నివారణకు రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వరిపైరులో ఆకుమడత, కాండం తొలిచే పురుగు ఆశించిందని చిరుపొట్టదశలోనే నివారణ చేపట్టాలన్నారు. కార్టాప్‌హైడ్రోక్లోరైడ్ 50ఎస్పి 400గ్రా ఎకరాకు, లేదాక్లోరాంట్రానిలప్రోల్ 60మి.లీ పిచకారి చేయాలని సూచించారు. సుడిదోమ నివారణకు డైనోటెఫ్యురాన్ 80గ్రా., లేదా పైమెట్రోజైమ్ 120గ్రా., లేదాట్రైఫ్లూమెజోపైరిమ్98మి.లీ ఎకరాకు మొక్కల మొదళ్ళు తడిసేలా పిచకారి చేయాలని పెర్కొన్నారు. అగ్గితెగుళ్ళ నివారణకు ఐసోప్రోథయొలిన్ 320మి.లీ, లేదాఅజాక్సీస్టోబిన్, ట్రైసైక్లజోల్ మిశ్రమ మందును200మి.లీ పిచకారి చేసుకుంటే తెగుళ్ళ నివారణ జరుగుతుందన్నారు. వ్యవసాయ అధికారుల లసహా, సూచనల మేరకు బయోమందులను వాడాలని సూచించారు. మండల వ్యవసాయ విస్థరణ అధికారులు మేఘన, రైతులు బాదావత్‌రవి, తదితరులున్నారు.

## శ్రీదుర్గాదేవి అమ్మవారి మండపం వద్ద మహాఅన్నప్రసాద వితరణ

గార్ల, అక్టోబర్9 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్‌హాల్ సమీపంలోని దుర్గాభవాని భక్తబృందం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న దేవి అమ్మవారి మండపం వద్ద బుధవారం మహాఅన్నప్రసాదం వితరణం నిర్వహించారు. శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రుల మహోత్స వాలలో భాగంగా మండలంలో, మండల కేంద్రంలోని శ్రీదుర్గాదేవి అమమవారి మండపాల వద్ద వేదపండితులు, అమ్మవారి దీక్షాధారణ స్వాములు అమ్మవారికి పసుపు, కుంకుమలు, సమర్పించి పూలమాలలతో ఘనంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించగా 7వ రోజైనా అశ్వీయుజ శుద్ద సప్తమి బుధవారంన దేవిఅమ్మవారు భక్తులకు శ్రీలలితాత్రిపుర సుందరీదేవి అవతారంలో దర్శనమిచ్చారు. మండలకేంద్రంలోని శివాలయం వీధిలోని ఏవిఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద శ్రీదుర్గాదేవి అమ్మవారి విగ్రహాంకు అమ్మవారి మాలధారణ స్వాములు, వేదపండితులు చల్లా శ్రీరామశాస్త్రీ, కాండూరి లక్ష్మీనారాయణ చారీలు వేదపండితులు పూలమాలలతో ఘనంగా అలంకరించి అష్టోత్తర, సహస్రనామార్చన, అభిషేకాలు, నిష్టగా భక్తి శ్రద్దలతో ప్రత్యేకపూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం మహాఅన్నప్రసాదం నిర్వహించగా భక్తులు అత్యధిక సంఖ్యలో అన్నప్రసాదాన్ని సద్వినియోగం చేసుకున్నారు. సాయంత్రం అమ్మవారికి అభిషేకాలు, లలిత సహస్రనామార్చన కుంకుమార్చన తదితర పూజలతో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, సామా, గోపాల్, ఆయా మండపాల కమిటిసభ్యులు, అమ్మవారి మాలధారణ స్వాములు, భక్తులు, మహిళలు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఫర్టీలైజర్‌షాపుల తనిఖీ

దంతాలపల్లి,అక్టోబర్ 9,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఫర్టీలైజర్ షాపులను జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల బుధవారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో బాగంగా ప్రతి డీలర్ స్టాక్‌బోర్డు విధిగా నమోదు చేయాలని, రైతులకు విక్రయించిన ప్రతి ఎరువుకు రశీధు ఇవ్వాలని, ఈ పాస్ మిషన్ల ద్వారనే ఎరువులను విక్రయించాలని షాపుల నిర్వాహాకులకు సూచనలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ, ఏఈఓలు, పర్టీలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు చిలసాని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతు యువతి మృతి

దుగ్గొండి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

చికిత్స పొందుతూ యువతి మృతిచెందిన సంఘటన మండలంలోని గోపాలపురం గ్రామంలో బుదవారం జరిగింది. దుగ్గొండి ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గోపాలపురం గ్రామానికి చెందిన నలగాని శ్రీవల్లి(17) కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. గత కొంత కాలంగా కిడ్నీ సమస్యతో బాదపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన నయం కాలేదన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఉండగా కిడ్నీ నొప్పి భరించలేక గడ్డిమందు తాగింది. వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరళించగా చికిత్స పొందుతూ మృతిచెందిందన్నారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు శవపంచనామ జరిపి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## దుర్గామాత ఆవరణలో అన్నధానం

నర్సింహులపేట,అక్టోబర్ 9,ప్రభాతవార్త

అన్ని ధానాలలోకన్నా అన్నధానం గొప్పదని స్ధానిక ఎస్సై సతీష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఆవరణలో అన్నధాన కార్యక్రమానికి ఎస్సై హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదానం కార్యక్రమాన్ని అందచేసిన భక్తులను అభినందించారు.

# సరస్వతీ దేవిగా పూజలందుకున్న దుర్గామాత

*గూడూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారం నాటితో ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఈరోజు అమ్మవారు సరస్వతీ దేవి రూపంలో భక్తుల పూజలను అందుకుంది. ఒకవైపు పెద్దలు ప్రతిరోజు లాగే నిత్యపూజలు చేయగా చదువుకునే పిల్లలు సరస్వతి రూపంలో ఉన్న అమ్మవారి ముందు పుస్తకాలు ఉంచి మొక్కుకున్నారు. గూడూరులోని సనాతన శివాలయంలో నిర్వహించిన పూజల్లో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే మండపం వద్ద అష్టోత్తర శతనామావళి పూజలు, కుంకుమ పూజ, హోమాలు నిర్వహించారు. అమ్మవారిని తెల్లరంగు చీరతో అలంకరించి భక్తులకు కనువిందు చేసారు. అదేవిధంగా పొనుగోడు గ్రామంలో, గూడూరులోని సాయిబాబా మందిరంలో, ప్రధాన రహదారిపై ఉన్న దుర్గా బేకరి సమీపంలో ఏర్పాటు చేసిన మండపాల్లో కూడా అమ్మవారిని సరస్వతీ మాతగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచారు. ఎప్పటిలాగే పూజా ద్రవ్యాలతో మండపాల వద్దకు చేరుకున్న భక్తులు అమ్మవారిని తనవితీర కొలుచుకున్నారు.



# ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన అధికారులు

*కేసముద్రం, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణాలను, ఒక పిఎసిఎస్ గోదామును వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి బి వెంకన్నలు బుధవారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ధనసరి పిఎసిఎస్ గోదాంను సందర్శించిన అధికారులు అక్కడి ఎరువుల నిల్వలను పరిశీలించారు. స్టాకు రిజిష్టర్లు, ఇన్వాయిస్‌లు, ఇ పాస్ యంత్రాలను తనిఖీ చేసారు. కేసముద్రం, ధనసరి, పెనుగొండ గ్రామాల్లోని ఎరువుల విక్రయ కేంద్రాలను కూడా అధికారులు సందర్శించి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా డీలర్లకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. స్టాకు రిజష్టర్లలోని వివరాలతో గిడ్డంగి నిల్వలు, ఇపాస్ యంత్రాల నిల్వలు సరిపోయేలా చూసుకోవాలన్నారు. ఆధార్ కార్డులను పరిశీలించిన తర్వాతనే రైతులకు ఎరువులు విక్రయించాలన్నారు. ఈ సీజన్‌కు సరిపడా యూరియాతో పాటు ఇతర ఎరువులు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతి డీలరు ప్రతిరోజు తమ వద్ద ఉన్న ఎరువుల నిల్వల వివరాలను మండల వ్యవసాయాధికారికి అందజేయాలని ఆదేశించారు. నియమ నిబంధనలు ఉల్లంఘించి వ్యవహరించే డీలర్లపై ఎరువుల చట్టం ప్రకారం శాఖాపరమైన చర్యలు చేపడతామన్నారు. ఈ తనిఖీల్లో వీరి వెంట ఎఇవోలు సాయిచరణ్, రాజేందర్‌లు ఉన్నారు.



# సద్దుల బతుకమ్మకు సర్వం సిద్ధం

### ప్రకృతి పూలతో పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

### పల్లెలు,పట్టణంలో పండుగ సందడి

*పరకాల,ప్రభాతవార్త:*

తెలంగాణ ఆడపడుచులకు అట్టహాసంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు గురువారం జరిగే సద్దుల బతుకమ్మతో తెరపడనుంది.సద్దుల బతుకమ్మ కోసం పరకాల డివిజన్‌లో బుదవారం ఉదయం నుంచే ఏర్పాట్లు హడావుడిగా మొదలైంది.సద్దుల బతుకమ్మ తయారీకి అవసరమైన పూల సేకరణలో ఇంటిల్లిపాది ప్రయత్నాలలో ఉన్నారు.ఉదయం నుంచే పరకాలలో పూల అమ్మకాలు మొదలయ్యాయి.గ్రామీణ ప్రాంతాల నుంచి బతుకమమన తయారీకి ఉపయోగించే తంగేడు,గునుగు పూలతో పాటు బంతి, చామంతి,కలువ పూలు సేకరించి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో అమ్మకాలనికి పెట్టారు.పరకాల బస్టాండ్ చౌరస్తా,వెలంపల్లి రోడ్డు కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చినవారు పూల విక్రయాలు కొనసాగిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి పట్టణంలో స్తిరపడిన కొందరు తమకు తెలిసిన వారితో అక్కడి నుండి తంగేడు గునుగు పూలను తెప్పించుకుంటుండగా ఆ అవకాశం లేని వారు ధర ఎక్కువైనా పట్టణంలోని వివిద ప్రాంతాలలో పూలు కొనుగోలు చేస్తున్నారు.గత ఏడాదితో పోల్చితే ఈ సారి కాస్త పెద్ద సైజ్ బతుకమ్మ తయారు చేయాలనే ప్రయత్నంలో మహిళలు ఉంటే అందుకు అనుణంగా మగవారు పూల సేకరణలో తలమునకలుగా ఉన్నారు.సద్దుల బతుకమ్మ కోసం మహిళలు పెద్ద ఎత్తున షాపింగ్ చేస్తున్నారు.చీరలు,రెడిమెడ్ దుస్తులు ఇప్పటికే చాలా మట్టుకు పూర్తయినా బుదవారం కూడా ఆయా బట్టల షాపులలో మహిళల కొనుగోళ్ల సందడి కొనసాగింది.అదే విదంగా సౌందర్య సాదనాలు విక్రయించే షాపులలో బంగారం షాపులలో కూడా మహిళల కొనుగోళ్ళతో కిటకిటలాడాయి.పూలు ఇతర కొనుగోళ్లతో పట్టణం కిక్కిరిసిపోయాయి.

## యంత్రాగం విస్తృత ఏర్పాట్లు....

కాగా గురువారం జరిగే సద్దుల బతుకమ్మకు అధికార యంత్రాగం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.సద్దుల బతుకమ్మ వేడుక జరిగే పశువుల సంత మైదానం,దామెర చెరువు ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకలకు పురపాలక సంఘం ఏర్పాటు చేస్తోంది.సద్దుల బతుకమ్మ వేడుక జరిగే ప్రాంతాలను చదును చేయడం.దుమ్ము రేగకుండా నీళ్ల చల్లడం,ఆయా ప్రాంతాలకు వెళ్లే మార్గాలలో లైటింగ్ ఏర్పాటు చేయటం వంటి పనులు జోరుగా కొనసాగుతున్నాయి.

## దుర్గామాత ఉత్సవాల్లో అన్న ప్రసాద వితరణ

*కేసముద్రం, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జీజుల సందీప్ మాట్లాడుతూ పది సంవత్సరాలుగా తమ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఉత్సవ కమిటీ సభ్యులు సతీష్, మధుకర్, శ్రీనాథ్, అశోక్, పవన్, శివ, రాజేందర్, జ్ఞానదీప్, రవీందర్ పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతానికి గుర్రై రైతు మృతి

*గూడూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

వ్యవసాయ బావి వద్ద మోటరు పెట్టేందుకు వెళ్లి విద్యుద్ఘాతానికి గుర్రై ఓ రైతు మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బొల్లెపెల్లి శివారు చిన్న వడ్డెరగూడెంకు చెందిన సంపంగి అయిలయ్య (52) బుధవారం సాయంత్రం పొలానికి నీళ్లు పెట్టి వస్తానని చెప్పి ఇంట్లో నుండి వెళ్లాడు. ఆ తర్వాత చీకటి పడి ఎంత సెపటికీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా వ్యవసాయబావి వద్ద అయిలయ్య విద్యుద్ఘాతానికి గుర్రై మృతి చెంది స్టార్టర్ పక్కనే పడి ఉన్నాడని గ్రామస్తులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. కాగా అయిలయ్య మృతిపై అదేరాత్రి గూడూరు పోలీసులకు సమాచారం అందజేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

# మార్కెట్‌కు పండుగ సెలవులు

*తిరుమలగిరి 09 ప్రభాతవార్త*

తిరుమలగిరి మార్కెట్‌కు వరుసగా నాలుగు రోజుల పాటు సెలవులు వచ్చాయని రైతు సోదరులు మారె ్కట్‌కు ఎవరు దాన్యం తీసుక రావద్దని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తేది 10న గురువారం రోజు దుర్గాష్టమి (సద్దుల బతుకమ్మ) సెలవు. తేది 11న శుక్రవారం మహ నవమి సందర్భంగా సెలవు. తేది 12న శనివారం రోజు దసరా పండుగ సందర్భంగా సెలవు. తేది 13న ఆదివారం రోజు వారాంతపు సెలవు. వరుసగా నాలుగు రోజులు మార్కెట్ యార్డుకు సెలవులు ఉన్నందున మార్కెట్ యార్డు గేటు తీయబడదని సెలవు రోజులలో రైతు సోదరులు మార్కెట్ యార్డుకు ఏలాంటి సరుకులు తీసుకరాకుండా చూసుకునే బాధ్యత ప్రతి కమిషన్ దారునిపై ఉందని తెలిపారు.




## వర్ష భాధితులకు దుప్పట్లు పంపిణి

*గంగారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త*



మండలంలోని కాటినాగారం, పెద్దఎల్లాపురం గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన కుటుంబాల వారికి ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ మానుకోట జిల్లాశాఖ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణి చేసారు. ఈమేరకు బుధవారం రెడ్‌క్రాస్‌సంస్థ ప్రతినిధులు ఆయా గ్రామాల్లో పర్యటించి మొత్తం 70 కుటుంబాలకు ఒక్కొక్కరికి రెండు దుప్పట్లు చొప్పున అందజేసారు. వీటితో పాటు తాటిపత్రులు కూడా అందజేసారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ పి వరప్రసాద్, ఎం వెంకట్‌రెడ్డి, కట్ల వెంకన్న, తహసిల్దార్ రాము, వైద్యాధికారిణి ప్రత్యూష, ఎపిఎం శ్రీనివాస్, విఓఎ శ్రీను పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి వాసికి దసరా పురస్కారం

*కేసముద్రం, అక్టోబర్ 9, ప్రభాతవార్త*



అవని వారధి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయదశిమి సందర్భంగా సేవాభావంతో సమాజ అభివృద్ధికి కృషి చేసే వారికి ప్రతి సంవత్సరం అందించే దసరా పురస్కారాన్ని మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మంద విక్రమ్ అందుకున్నారు. హైదరాబాద్‌లోని శ్రీ త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన విక్రమ్ విద్యారంగం, సామాజిక రంగాల్లో తన తోడ్పాటును అందిస్తున్న నేపథ్యంలో ఆయనకు ఈ పురస్కారం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పురస్కారాన్ని ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నర్సింగ్‌గౌడ్ చేతుల మీదుగా అందుకున్నాని, అందుకు తనకెంతో ఆనందంగా ఉందని అన్నారు.

## పోలీస్ జాబ్‌మేళాలో 45 మందికి ఉద్యోగాలు

*గంగారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా పోలీస్‌శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాకు ఎజెన్సీలోని గంగారం మండలం నుండి నిరుద్యోగ యువకులు పెద్దమొత్తంలో తరలి వెళ్లారు. వివిధ కంపెనీలవారు తమ కంపెనీల్లో ఉద్యోగాల కల్పన కొరకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు మండలం నుండి 110 మంది తరలి వెళ్లగా అందులో 45 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందినట్లు ఎస్‌ఐ రవికుమార్ తెలిపారు. ఎంపిక అనంతరం నియామక పత్రాలు అందజేసారు. కాగా తమకు అవకాశం కల్పించిన ఎస్పీ రాంనాథ్ కేకన్‌కు, సిఐ బాబురావుకు యువకులు కృతజ్ఞతలు తెలిపారు.



# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

## ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరం... జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనం ఆవరణలో టీఎంజీఓ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా అధికార యంత్రాంగం బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి అదనపు కలెక్టర్‌లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా హాజరయ్యారు. ఈసందర్భంగా అందంగా అలంకరించిన బతుకమ్మలను తిలకించి మహిళా అధికారులను, ఉద్యోగులను కలెక్టర్ అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయంలో రంగురంగు పూలబతుకమ్మతో పండుగ వాతావరణం నెలకొంది. జిల్లా కలెక్టర్ సతీసమేతంగా బతుకమ్మ పాటలకు లయబద్దంగా ఆటలాడగా మహిళల కేరింతలతో సభా ప్రాంగణం మారుమోగింది. కలెక్టర్ దంపతులు మహిళలతో బతుకమ్మ ఆట ఆడి బతుకమ్మ ఉత్సవంలో మరింత ఆనందాన్ని తీసుకవచ్చారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతీ మహిళ కలకాలం సంతోషంగా బ్రతకాలని కోరుకుంటున్నానని తెలిపారు. మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. మహిళలంతా ఉత్సాహంగా పాల్గొని కలెక్టరేట్‌కు కొత్తశోభను తీసుకవచ్చారన్నారు. ఈసందర్భంగా బతుకమ్మ ప్రథమ బహుమతిని డీఆర్‌డీఏ వసంత బృందం సభ్యులు అందుకున్నారు. ద్వితీయ బహుమతిని జనగామ యుపీహెచ్‌సీ డాక్టర్ శ్రీతేజ బృందం అందుకోగా, తృతీయ బహుమతిని డీపీవో స్వరూప బృందం అందుకున్నారు. కన్సోలేషన్ బహుమతులను ఎంసీహెచ్ ఆస్పత్రి బృందం, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ బృందం, బచ్చన్నపేట పీహెచ్‌సీ బృందం, డీడబ్ల్యుఓ జయంతి బృందం, పాలకుర్తి పీహెచ్‌సీ బృందం అందుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో కొమురయ్య, ఎస్‌హెచ్‌జీ మహిళలు ఇతర శాఖల జిల్లా అధికారులు రాధాకిషన్, రవీందర్, ఏఓ మల్సూరి, వివిధ శాఖల మహిళా అధికారులు, టీఎస్‌జీవో అధ్యక్షుడు ఖాజాషరీఫ్, సెక్రటరీ శ్రీనివాస్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



**మహబూబాబాద్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**
విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ కార్యక్రమంపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరుచాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశించారు. బుధవారం పట్టణంలోని జూవైనల్ హోమ్, ఇందిరానగర్, హెల్త్ సబ్‌సెంటర్, అంగన్వాడి సెంటర్, ఎబిసి సెంటర్‌లను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జూవైనల్ హోమ్‌లో ఉన్న అనాధ పిల్లలు, ఇంటి నుండి పారిపోయిన వారు, మాధక ద్రవ్యాలకు బానిసైన పిల్లలు, చిన్నచిన్న కేసుల్లో ఉన్న బాలనేరస్థులు 11మంది పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హోమ్ నుండి బయటకు వెళ్లిన తర్వాత సమాజంలో ఎలా ఉండాలి అనే విషయంపై పిల్లలను అన్నివిధాల చైతన్యపరిచి వృత్తివిద్య కోర్సుల్లో శిక్షణ ఇవ్వాలని సూపరింటెండెంట్ కృష్ణవేణి, సునీల్‌బాబును ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని శనిగపురం 1వ వార్డులో ఉన్న ఎబిసి కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా శ్యామ్, మ్యామ్ పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అంగన్వాడి, ఆశ, ఏఎన్‌ఎం, ఆరోగ్య సిబ్బంది కలసి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ రవీందర్, సునిల్‌బాబు, సంబందిత సిబ్బంది ఉన్నారు.

# ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీకి భవనం పరిశీలన



పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త

హన్మకొండలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) సమీపంలో నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనానికి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ కోసం కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ అనుమతుల కోసం అందజేసిన పత్రాలతో పాటు భవన నిర్మాణ నక్ష (ప్లాన్)ను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ భవన నిర్మాణానికి సంబంధించిన సూచించిన నిబంధనలు పాటించి సంబంధిత ధృవ పత్రాలు అందజేస్తేనే అక్యుపెన్సీ సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, టిపిఎస్ ఈర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఊకల్‌గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం

## – హాజరైన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**రాయపర్తి, అక్టోబరు 9 ప్రభాతవార్త :**
రాయపర్తి మండలం బాలాజీతండా (ఊకల్) గ్రామంలో కలియుగ ప్రత్యక్షదైవం శ్రీనివాసుని కల్యాణ మహోత్సవం వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య కన్నుల పండువగా జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హాజరై స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటేశ్వరుడి ఆశీస్సుల వల్లే గెలిచానని, ఆలయ అభివృద్ధికి కృషిచేస్తామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోతు



హమ్యనాయక్, మండలపార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, మండల ముఖ్యనాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్ చైర్స్ అందించిన ఎస్పీ డాక్టర్ శబరీష్

**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :**
గత అయిదు రోజులుగా పర్యావరణ పరిరక్షణ అవగాహనపై నిర్వహిస్తున్న హెచ్‌పిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఈరోజు ములుగు జిల్లా పోలీస్ మరియు ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్‌తో చారిటీ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఇందులో జిల్లా పోలీస్ వారు విజయం సాధించారు. ములుగు జిల్లా పోలీస్ తరుపున ముగ్గురు వికలాంగులకు వీల్‌చైర్స్ జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరీష్ పంపిణీ చేయటం జరిగింది. ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు దనసరి సూర్య హోప్ సంస్థ కార్యక్రమాలకు 20,000/- రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ యువత చెడు వ్యవసనాల భారిన పడకుండా ఉండడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయి అని అన్నారు. హోప్ సంస్థ కార్యక్రమాలు ఎంతో బాగున్నాయి. అని మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి డా॥ శబరీష్, ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దనసరి సూర్య, జిల్లా పోలీస్ అధికారులు, హోప్ స్వచ్ఛంధ సంస్థ సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం,
ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.
హన్మకొండ : హన్మకొండ టౌన్, ఖాజీపేట, దామెర,
ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364